జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 94402 31967

రంగారెడ్డి బుధవారం 14 అక్టోబర్ 2026 సంపుటి : 17 సంచిక : 87 పేజీలు : 8 వెల : 1/- RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail : prajajyothidaily@gmail.com

## అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలపై ఎంఎంసీ చర్యలు







మూడు జోన్ల పరిధిలో అనధికార నిర్మాణాలు, రహదారులు, ఫుట్‌పాత్‌ల ఆక్రమణల తొలగింపు

## దుకాణాల ముందు ప్రచార బోర్డుల తొలగింపు



### మొయినాబాద్‌లో మున్సిపల్ అధికారుల చర్యలు

### బోర్డుల తొలగింపుపై వ్యాపారుల్లో చర్చ

**మొయినాబాద్ :అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన చౌరస్తాలో దుకాణాల ముందు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, ప్రచార బోర్డుల తొలగింపునకు మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. రహదారి పరిసరాల్లో, దుకాణాల ముందు ఏర్పాటు చేసిన బోర్డులను మున్సిపల్ సిబ్బంది తొలగించారు. ప్రధాన చౌరస్తాలో అధికారులు చేపట్టిన ఈ చర్యలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. రహదారుల పక్కన, వ్యాపార సముదాయాల ముందు ఏర్పాటు చేసిన ప్రచార బోర్డులపై అధికారులు దృష్టి సారించడంతో స్థానిక వ్యాపారుల్లో ఆసక్తి నెలకొంది. అయితే, ప్రచార బోర్డుల తొలగింపునకు గల కారణాలు ఏమిటి? ఏ నిబంధనల ప్రకారం ఈ చర్యలు చేపట్టారు? అనే విషయాలపై మున్సిపల్ అధికారులు స్పష్టత ఇవ్వాలని పలువురు వ్యాపారులు కోరుతున్నారు. బోర్డుల ఏర్పాటుకు సంబంధించి ముందస్తు సమాచారం ఇచ్చారా? తొలగింపునకు నిర్దిష్ట మార్గదర్శకాలు ఉన్నాయా? అనే అంశాలపై కూడా చర్చ జరుగుతోంది.

మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన రహదారులు, చౌరస్తాల వద్ద ప్రచార బోర్డుల ఏర్పాటుకు సంబంధించి అధికారులు స్పష్టమైన నిబంధనలు తెలియజేయాలని వ్యాపారులు అభిప్రాయ పడుతున్నారు. నిబంధనల అమలులో అందరికీ సమానంగా వ్యవహరించాలని కోరుతున్నారు.

మున్సిపల్ అధికారులు ఈ చర్యలపై పూర్తి వివరాలు వెల్లడిస్తారా? ప్రచార బోర్డుల ఏర్పాటుకు సంబంధించి మార్గదర్శకాలు ప్రకటిస్తారా? అన్నది వేచి చూడాలి.

## ఒకే సర్వే నంబర్.. నిర్మాణాల్లో వివక్షేలా?

వినాయక మండపం తొలగించాలంటూ ఎస్సీలకు నోటీసులు

పల్లె ప్రకృతి వనంలో చెట్ల తొలగింపుపైనా ఆరోపణలు

చేవెళ్ల ఆర్డీఓకు ఖానాపూర్ గ్రామస్థుల ఫిర్యాదు



## టస్మా చిల్కానగర్ డివిజన్ అధ్యక్షులు బొమ్మగాని దాస్ గౌడ్‌కు ఘన సన్మానం!




### సీనియర్ సిటిజన్ల సంక్షేమానికి చేస్తున్న సేవలకు జిల్లా శాఖ ప్రశంసలు

**ఉప్పల్, అక్టోబర్ 13,( ప్రజా జ్యోతి)** తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ (టస్కా)మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉప్పల్‌లోని సంఘ కార్యాలయం లో నిర్వహించిన విస్తృతస్థాయి సమావేశంలో, టస్కా చిల్కానగర్ డివిజన్ శాఖ అధ్యక్షులు బొమ్మగాని దాస్ గౌడ్ ను ఘనంగా సన్మానించారు. టస్కా ఆవిర్భవించి పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా,డిసెంబర్ 11న రాష్ట్రస్థాయిలో నిర్వహించ నున్న ప్రత్యేక సమావేశానికి సన్నాహకంగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టస్కా రాష్ట్ర అధ్యక్షులు పి. నరసింహారావు పాల్గొని సంఘ భవిష్యత్తు కార్యాచరణపై సందేశ మిచ్చారు.

# ప్రతి ఒక్కరు తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి వేయాలి

**నార్సింగి సర్కిల్ సానిటేషన్ ఇన్స్పెక్టర్ లచ్చిరాం**

**126వ వార్డులో నో బిన్ - నో ట్రేడ్ అంశంపై సూచనలు**

**జన్వాడ, మిర్జాగూడ గ్రామాల్లో వ్యాపారస్తులకు చెత్త వేర్పాటుపై కౌన్సెలింగ్**

**వ్యాపార సముదాలలో రెండు డస్ట్ బిన్నులు తప్పనిసరి**







**రాజేంద్రనగర్, అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి)** ప్రతి ఒక్కరు తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి వేయాలని నార్సింగి సర్కిల్ సానిటేషన్ ఇన్స్పెక్టర్ లచ్చిరాం సూచించారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదేశాల మేరకు, నార్సింగి సర్కిల్ పరిధిలోని 126వ వార్డులో జన్వాడ మరియు మిర్జాగూడ గ్రామాల్లో నో - బిన్,నో - ట్రేడ్ కార్యక్రమంపై మంగళవారం నార్సింగి సర్కిల్ సానిటేషన్ ఇన్స్పెక్టర్ లచ్చిరాం అవగాహన కల్పించారు. తడి చెత్త, పొడి చెత్త మరియు హానికర వ్యర్థాలను వేర్వేరుగా నిర్వహించాల్సిన ఆవశ్యకతను వ్యాపారస్తులకు వివరించారు. ప్రతి వ్యాపార సంస్థలో తడి చెత్త, పొడి చెత్త కోసం రెండు ప్రత్యేక చెత్త బిన్లు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వ్యాపారస్తులు చెత్తను రోడ్లపై, బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా, తడి చెత్త మరియు పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని సూచించారు. పరిశుభ్రమైన పరిసరాలు, ఆరోగ్యకరమైన సమాజం నిర్మించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, వ్యాపారస్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ లో వర్గ పోరు లేదు..అంతా ఒకటే గూడు

**అధిష్టానం సూచన మేరకు అందరం కలిసి పార్టీ అభివృద్ధికి పని చేస్తాం**

**పెంజర్ల మాజీ సర్పంచ్ వన్నం బాలరాజు**



**కొత్తూరు అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి)** మా పార్టీ ఒక్కటే గూడు, ఒక్కటే నీడ అని,మా పార్టీలో ఎలాంటి వర్గ పోరు గానీ, విమర్శలు గానీ లేవని పెంజర్ల మాజీ సర్పంచ్ వన్నం బాలరాజు స్పష్టం చేశారు.మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెంజర్ల మాజీ సర్పంచ్ వన్నం బాలరాజు మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ పై కేవలం మమ్మల్ని నిందించడానికే కాంగ్రెస్ నేతలు తప్పుడు వ్యాఖ్యలు చేస్తూ అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ?ఇటీవల కాంగ్రెస్ నాయకులు కొన్ని ప్రెస్ మీట్‌లలో తప్పుడు వార్తలను ఫార్వర్డ్ చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని బాలరాజు ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన కొందరు నాయకులు తమ నాయకత్వంలో, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలోకి వస్తే దానిపై నిరాధారమైన విమర్శలు చేస్తున్నారని విమర్శించారు.

**పాముల రమేష్ చేరికపై స్పష్టత**

సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఉపసర్పంచ్ పాముల రమేష్ గత పదేళ్లుగా పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా ఉన్నారని, ఆయన పార్టీ కోసమే కష్టపడ్డారని గుర్తుచేశారు. ఆయన మా అందరి కోరిక మేరకే బిఆర్ఎస్ పార్టీలోకి వచ్చారని స్పష్టం చేశారు.అలాగే ప్రజల సేవకే ప్రాధాన్యం అని స్పష్టం చేశారు.తనకు ఎంతో రాజకీయ అనుభవం ఉందని, పార్టీలకతీతంగా ప్రజలకు సేవ చేయడమే మా లక్ష్యమని పేర్కొన్నారు.

**భారీగా చేరికలు!**

ఈ సమావేశంలో అధికారికంగా 54 మంది సభ్యులు పార్టీలో చేరారని, రాబోయే రోజుల్లో మరిన్ని చేరికలు ఉంటాయని బాలరాజు వెల్లడించారు.?కాంగ్రెస్ నాయకులు ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, పార్టీ అభివృద్ధి కోసం అందరం కలిసికట్టుగా ముందుకు వెళ్తామని ఆయన తేల్చిచెప్పారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు పాముల రమేష్, బ్యాగరి రాజు,కుమ్మరి పోచయ్య, వన్నం బీరయ్య, కందివనం నవీన్, వన్నం రవి, పాముల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.20 లక్షల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన మెట్టు తహసీల్దార్,మండల సర్వేయర్!

**లేఅవుట్ అనుమతుల కోసం రూ.30 లక్షల డిమాండ్.. చివరకు రూ.20 లక్షలకు బేరం**



**అబ్దుల్లాపూర్ మెట్టు/అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి):**రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్టు మండల తహసీల్దార్ బి. సుదర్శన్‌రెడ్డి, మండల సర్వేయర్ బతుక శ్రీనివాసులు అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు పట్టుబడ్డారు. అధికారిక పని చేసిపెట్టేందుకు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు వారిని పట్టుకున్నారు. ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఫిర్యాదుదారుడి లేఅవుట్‌కు సంబంధించి హెచ్ఎండీఏ నిబంధనల ప్రకారం సర్వే నిర్వహించి, జాయింట్ ఇన్‌స్పెక్షన్ సర్వే నివేదిక జారీ చేసేందుకు నిందిత అధికారులు తొలుత రూ.30 లక్షలు డిమాండ్ చేశారు. అనంతరం ఆ మొత్తాన్ని రూ.20 లక్షలకు తగ్గించినట్లు వారు పేర్కొన్నారు.

**సర్వేయర్ వద్ద నగదు స్వాధీనం**

2026 అక్టోబర్ 12న సాయంత్రం ఏసీబీ సిటీ యూనిట్ అధికారులు వలపన్ని, మండల సర్వేయర్ బతుక శ్రీనివాసులు ఫిర్యాదుదారుడి నుంచి రూ.20 లక్షలు స్వీకరిస్తుండగా పట్టుకున్నట్లు ఏసీబీ వెల్లడించింది. బి.తహసీల్దార్ సుదర్శన్‌రెడ్డి సూచనల మేరకే ఈ మొత్తాన్ని తీసుకున్నట్లు ప్రెస్‌నోట్‌లో పేర్కొన్నారు.సర్వేయర్ వద్ద నుంచి ఆయన చూపిన స్థలంలో లంచం మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపింది. రసాయన పరీక్షలో సర్వేయర్ రెండు చేతుల వేళ్లకు పాజిటివ్ ఫలితాలు వచ్చినట్లు పేర్కొంది.

**కోర్టుకు నిందితులు.. దర్యాప్తు కొనసాగింపు**

ప్రభుత్వ ఉద్యోగులుగా తమ విధులను నిజాయితీగా నిర్వర్తించకుండా అక్రమంగా వ్యవహరించినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. నిందితులైన మండల సర్వేయర్ బతుక శ్రీనివాసులు, తహసీల్దార్ బి. సుదర్శన్‌రెడ్డిని అరెస్టు చేసి, హైదరాబాద్ నాంపల్లిలోని అవినీతి నిరోధక కేసుల ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపరిచినట్లు తెలిపింది. కేసు ప్రస్తుతం దర్యాప్తులో ఉందని, ఫిర్యాదుదారుడి భద్రతా కారణాల దృష్ట్యా ఆయన వివరాలను వెల్లడించడం లేదని ఏసీబీ స్పష్టం చేసింది.

**ప్రజలకు ఏసీబీ అధికారుల సూచన**

ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064 కు ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు. వాట్సాప్ నంబర్ 9440446106 ద్వారా కూడా సమాచారం అందించవచ్చని తెలిపారు. ఫిర్యాదుదారుల పేర్లు, వివరాలను గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు.

# దేవి నవరాత్రుల మహోత్సవం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు

**చింతల నరసింహారెడ్డి రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ**

**ముఖ్య అతిథి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**ఉప్పల్, అక్టోబర్ 13,(ప్రజా జ్యోతి):** దేవి నవరాత్రుల పర్వదినాలను పురస్కరించుకుని ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఉప్పల్ బాగాయత్లోని బొప్పన చెరువు కట్ట మైసమ్మ ఆలయంలో అమ్మవారి కి ప్రత్యేక పూజాలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం చింతల నరసింహారెడ్డి రమాదేవి దంపతులు ఏర్పాటుచేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని పాల్గొని భక్తులకు అన్నప్రసాదా వితరణ చేశారు.దేవి నవరాత్రులు భక్తి, ఆధ్యాత్మికత, ఐక్యతకు ప్రతీకలని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాలల్లో స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, అన్న ప్రసాద వితరణ ఏర్పాటుచేసిన చింతల నరసింహారెడ్డి ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని ఘనంగా సన్మానించారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, భక్తులకు ఎమ్మెల్యే ద్వారా శాలువాలతో సన్మానం చేసి దేవుని తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు,భక్తులు అన్న ప్రసాద వితరణలో పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు,

# మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**మైలార్దేవుపల్లి డివిషన్‌లో 178 లక్షల నిధులతో సిసి రోడ్లు, పార్కు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**




**రాజేంద్రనగర్, అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి)** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేసి అభివృద్ధి చేయడం జరుగుతుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవుపల్లి డివిషన్‌లో 178 లక్షల నిధులతో సిసి రోడ్లు, పార్కు అభివృద్ధి పనులకు మంగళవారం జిహెచ్ఎంసి అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా నియోజకవర్గంలోని ప్రతి డివిజన్లోనూ అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందన్నారు. మొదటగా సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీటి పైపులైన్లను వేసి అభివృద్ధి చేసి అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. ఇంకా డివిజన్లలో మిగిలి ఉన్న అభివృద్ధి పనులకు జిహెచ్ఎంసి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి,అంచనాలు వేస్తే అంచలంచలుగా అభివృద్ధి చేయడానికి నిత్యం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లయ్య, జిహెచ్ఎంసి అధికారులు, స్థానిక నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ విమానాశ్రయంలో 2.71 కోట్ల హైడ్రోపోనిక్ గంజాయి పట్టివేత

**ఖ్యాంకాక్‌ఌండి జుచ్చ్రూ వ్రపజీూణ్భకుడు చీూెణ్టు**

**వ్రపజీూణ్భకుడు లగేజీ ఖ్యాగ్డోని గీజ్డ్రో 7.750 క్ష్ఫోల హై-వ్రగేడ్ కెంుబిణు దాచి తూలించందుకు జీత్నం**

**చ్వీకజుుంగా డాగ్ట్ తూలిణుఖ్ను క్వటూు ఖీగ్నం ఛణూు డిఆుౕఐ చీదీకాూుు**





**రాజేంద్రనగర్, అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి)** విదేశాల నుంచి అక్రమంగా డ్రగ్స్ తరలిస్తూ డిఆర్ఐ అధికారులకు పట్టుబడ్డ ఘటన శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో చోటుచేసుకుంది. డిఆర్ఐ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం బ్యాంకాక్ (థాయిలాండ్) నుండి హైదరాబాద్ వస్తున్న ఓ భారతీయ ప్రయాణికుడు తన లగేజీలో హై-గ్రేడ్ కెనబిస్ (హైడ్రోపోనిక్ వీడ్) తీసుకువస్తున్నాడనే పక్కా సమాచారంతో శంషాబాద్ విమానాశ్రయంలో డిఆర్ఐ అధికారులు అధికారులు అప్రమత్తమయ్యారు. సోమవారం రాత్రి బ్యాంకాక్ నుండి వచ్చిన ప్రయాణికుడిని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో డిఆర్ఐ అధికారులు అడ్డుకుని తనిఖీ చేశారు.అతని చెక్-ఇన్ బ్యాగేజీలో ఎలక్ట్రిక్ గీజర్ ఉంది. గీజర్‌ను తెరిచి చూడగా లోపల 73 ప్యాకెట్లలో ఆకుపచ్చ రంగు పదార్థం బయటపడింది. నార్కోటిక్ డ్రగ్స్ డిటెక్షన్ కిట్‌తో పరీక్షించగా గంజా/మరిజువానాగా తేలింది. ప్రయాణికుడిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి 7.750 కిలోల హై-గ్రేడ్ కెనబిస్ స్వాధీనం చేసుకున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో దీని విలువ సుమారు రూ.2.71 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. అక్రమంగా హైడ్రోపోనిక్ గంజాయి తరలిస్తున్న నిందితుడిపై ఎన్డిపిఎస్ చట్టం 1985 కింద కెనబిస్‌ను జప్తు చేసి ప్రయాణికుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తాగునీటి పైప్ లైన్ పనులకు శంకుస్థాపన చేసిన మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 13(ప్రజా జ్యోతి )** జగద్గిరి నగర్ లో తాగునీటి కోసం నూతనంగా చేపట్టిన పైపులైన్ పనులకు మంగళవారం డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను కార్పొరేటర్ గా ఎన్నికైన నాటినుండి జగద్గిరిగుట్ట డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి పరచడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా తాగునీరు, సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తో పాటు పలు మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. వర్షపాతం తక్కువగా ఉండటం వలన రానున్న కాలంలో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాల అభివృద్ధి కోసం తాను శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బొగ్గుల సురేష్, తోక యాదగిరి, మనోజ్, మాయ కోటి ప్రభాకర్, బ్రహ్మయ్య, దీ. ప్రభాకర్, కుమారస్వామి, సంతోష్, సత్తిరెడ్డి, విజయ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# దసరా సెలవులు అమలు చేయాలి

**సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే ఆందోళన తప్పదు**

**ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు సమీరుద్దీన్**




**చేవెళ్ల, అక్టోబరు 13(ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన దసరా సెలవులను అన్ని విద్యాసంస్థలు తప్పనిసరిగా అమలు చేయాలని ఎన్ఎస్‌యూఐ చేవెళ్ల మండల అధ్యక్షుడు ఎండీ సమీరుద్దీన్ డిమాండ్ చేశారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ.. దసరా సెలవుల్లో తరగతులు నిర్వహించడం సరికాదన్నారు. విద్యార్థులు కుటుంబ సభ్యులతో కలిసి పండుగను ఆనందంగా జరుపుకొనేలా విద్యాసంస్థలు సహకరించాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణకు ఎన్ఎస్‌యూఐ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు.

# జ్యోతి క్లబ్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి**



**ఎల్బీనగర్ అక్టోబర్ 13 (జనం సాక్షి)** లింగోజిగూడ డివిజన్‌లోని జ్యోతి క్లబ్‌లో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ప్రముఖ గాయని మంగ్లీ తన బృందంతో ఆలపించిన పాటలు, ఆటపాటలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జయచంద్రరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ కమల సుధీర్ రెడ్డి, మహిళా నాయకురాళ్లు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రఘువీర్ రెడ్డి నాయకులు, కార్యకర్తలు, యువత తదితరులు పాల్గొన్నారు.

# తాడ్‌బండ్ వీరాంజనేయస్వామి హుండీ ఆదాయం రూ.45.32 లక్షలు

**విదేశీ కరెన్సీ రూపంలో 4 అమెరికన్ డాలర్లు**



**బోయిన్ పల్లి, అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి):** సికింద్రాబాద్‌లోని శ్రీ తాడ్‌బండ్ వీరాంజనేయస్వామి దేవస్థానంలో హుండీ లెక్కింపు కార్యక్రమం సోమవారం నిర్వహించారు. దేవస్థాన కార్య నిర్వహణాధికారి ఏ. నరేందర్, దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ పి. ఆండాలు, పోలీసు శాఖ పర్యవేక్షణలో హుండీలను లెక్కించారు. సుమారు మూడు నెలల 27 రోజుల కాలానికి సంబంధించి నిర్వహించిన ఈ లెక్కింపులో నోట్ల రూపంలో రూ.42,46,850, నాణేల రూపంలో రూ.2,86,000 కలిపి మొత్తం రూ.45,32,850 ఆదాయం సమకూరినట్లు అధికారులు వెల్లడించారు. వీటితో పాటు విదేశీ కరెన్సీ రూపంలో నాలుగు అమెరికన్ డాలర్లు లభించినట్లు తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవస్థాన అర్చకులు, సిబ్బంది, భక్తులు, దాతలు పాల్గొన్నారు.

# 14న పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా బంద్

**చేవెళ్ల అక్టోబర్ 13(ప్రజా జ్యోతి):** దేవుని ఎర్రవల్లి సబ్‌స్టేషన్‌లో ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యం పెంపు పనుల నేపథ్యంలో ఈనెల 14న పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు టీజీఎస్‌పీడీసీఎల్ చేవెళ్ల ఆపరేషన్ ఏఈ తెలిపారు. దేవుని ఎర్రవల్లి 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో ప్రస్తుతం ఉన్న 5 ఎంవీఏ పీటీఆర్ సామర్థ్యాన్ని 8 ఎంవీఏకు పెంచనున్నారు. ఈ పనుల కారణంగా దేవుని ఎర్రవల్లి ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిచిపోనుంది. రామన్నగూడ, మిర్జాగూడ, న్యాలట, సింగప్పగూడ గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదు. అలాగే సందీప్ వెంచర్ ప్రాంతంలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఏఈ కోరారు.

# చిన్న జీయర్ స్వామి ఆశ్రమంలో ఘనంగా గౌరవ ఉత్సవాలు

**ధనలక్ష్మి అమ్మవారి అభిషేకం, అలంకరణ,లక్ష కుంకుమార్చన**

**శరన్నవరాత్రి ఉత్సవాల్లో మూడో రోజు ధనలక్ష్మిగా దర్శనమిచ్చిన అమ్మవారు**





**రాజేంద్రనగర్, అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ముచ్చింతల్ లోని దివ్యసాకేత క్షేత్రం, స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీ ప్రాంగణంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మూడో రోజు అమ్మవారు ధనలక్ష్మి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు.
ఈ సందర్భంగా ధనలక్ష్మి అమ్మవారికి విశేష అభిషేకం నిర్వహించి, సంప్రదాయబద్ధంగా అలంకరించారు. అనంతరం భక్తి ప్రపత్తులతో లక్ష కుంకుమార్చన నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొని, లోకకల్యాణం, సకల శుభాలు, సిరిసంపదలు కలగాలని ప్రార్థించారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని వివిధ రూపాల్లో దర్శించుకునేందుకు భక్తులు తరలివస్తున్నారు. దివ్యసాకేత క్షేత్రం, స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీ ప్రాంగణం భక్తులతో కోలాహలంగా మారింది.

# అసంపూర్తి సీసీ రోడ్డు పనులు పూర్తి చేయాలి

**గ్రీన్‌ల్యాండ్ కాలనీలో బీజేపీ ధర్నా**




**ఎల్బీనగర్, అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి):** బైరామల్‌గూడ డివిజన్ పరిధిలోని గ్రీన్‌ల్యాండ్ కాలనీలో ఐదు నెలలుగా అసంపూర్తిగా ఉన్న సీసీ రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకులు ధర్నా నిర్వహించారు. రోడ్డు పనులు నిలిచిపోవడంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి పెండింగ్ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కరించకపోతే డిప్యూటీ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బైరామల్‌గూడ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు ఎరుకల మల్లేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గౌని వెంకటేష్ గౌడ్, ఉపాధ్యక్షుడు కంది శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఓబీసీ కార్యవర్గ సభ్యుడు బూరం ప్రకాష్, మల్లేష్ యాదవ్, లక్ష్మీకాంత్ రెడ్డి, మొగుతాల వెంకటేష్ గౌడ్, పాపిరెడ్డి, బాలాజీ కామిని, మమత, ఏలే బుచ్చయ్య, కాసం ధనంజయ, ధనంజయ, బిక్షపతి శెట్టి, రామేశ్వర్ జి, అశోక్, రంజిత్ గౌడ్, లక్ష్మణ్, అశోక్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఉత్పత్తులను విడుదల చేసిన సైకిల్ ప్యూర్




**హైదరాబాద్, అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి) :** 78 ఏళ్ల పరిమళాల వారసత్వాన్ని కొనసాగిస్తున్న సైకిల్ ప్యూర్ అగర్‌బత్తి, పండుగ సీజన్‌ను పురస్కరించుకుని హైదరాబాద్‌లో రాయల్ సీక్రెట్, బన్సూరి దర్బార్‌లను ఆవిష్కరించినట్లు సంస్థ సీఈఓ, ఎండీ అర్జున్ రంగ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వుడ్స్, దసరా, యజ్ఞలతో పాటు ఈ ఉత్పత్తులను మార్కెట్లోకి తీసుకొచ్చి, ఏటా 1,200 కోట్లకు పైగా అగర్‌బత్తీలను ఉత్పత్తి చేస్తూ 75కు పైగా దేశాలకు ఎగుమతి చేస్తున్నట్లు తెలిపారు. ఎన్ఆర్ ఫౌండేషన్ ద్వారా విద్య, ఆరోగ్యం, గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారతకు తోడ్పడుతున్నట్లు చెప్పారు. మహారాష్ట్రలోని గడ్చిరోలిలో గిరిజన మహిళలకు ఉపాధి కల్పిస్తున్న సైకిల్ ప్యూర్, 12 ఏళ్లుగా కార్బన్ న్యూట్రల్‌గా కొనసాగుతోందని పేర్కొన్నారు.

# 1045 చదరపు అడుగులు సి ఆర్ ఫౌండేషన్ కు బహుకరణ

**సి ఆర్ ఫౌండేషన్ కు పల్లెకొండ నారాయణమ్మ 1045 అడుగుల ప్లాటును బహుకరించారు**



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి):** హైదరాబాదు పటాన్చెరు ఏరియాలో ఇంద్రేశం కాలనీలో (రూ. 40 లక్షలు విలువచేసే) 1045 చ . అడుగుల డబల్ బెడ్ రూం ఫ్లాట్ ను పల్లెకొండ నారాయణమ్మ చంద్ర రాజేశ్వర రావు (సీ ఆర్) ఫౌండేషన్ కు బహూకరించారు. మంగళవారం వారి కుటుంబసభ్యుల సమక్షంలో సంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ ఆఫీసు - కంది సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం లో రిజిస్ట్రేషన్ చేశారు. సంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ ఆఫీసు కంది సబ్ రిజిస్ట్రార్ జెట్టి సురేందర్ నారాయణమ్మ రిజిస్టర్ చేసిన డాక్యుమెంట్ సీఆర్ ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు డాక్టర్ కె.నారాయణకు అందజేశారు. నారాయణమ్మ దాతృత్వానికి సిఆర్ ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు డాక్టర్ కె. నారాయణ, ట్రెజరర్ వి. చెన్నకేశవ రావు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పల్లికొండ నారాయణమ్మ మేనకోడలు జల్లా లీల,మేనకోడలు భర్త జల్లా శ్రీనివాస్ బంధువులు పాండురంగారావు,ఠాకూర్ రమేష్; సీఆర్ ఫౌండేషన్ వృద్ధాశ్రమం మేనేజర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# శిల్పారామములు బతుకమ్మ సంబరాలు కూచిపూడి నృత్య ప్రదర్శన



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి):** మాదాపూర్ శిల్పారామం లో బతుకమ్మ పండుగ పురస్కరించుకొని శిల్పారామం మహిళా సిబ్బంది బతుకమ్మలను పేర్చి సాయంత్రం బతుకమ్మ ఆటను సందర్శకులతోటి ఆడుకున్నారు. మంగళవారం కథక్ కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. అర్చన మిశ్ర శిష్య బృందం కథక్ నృత్య ప్రదర్శనలో గణేష్ వందన, గురువందనా,జగత్ జనని,దుర్గ స్తుతి,కాళీ ద్రుపద్,చతురంగ అంశాలను కళాకారులూ మోనిశిత,వంశీ కృష్ణ, అనూష, రితిక, ఇషని, ఆకాంక్ష, పాయల్, నిత్యా,దృశ్య, వీరాజైన్ మొదలైన వారు ప్రదశించారు. ప్రవల్లిక శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో పూర్వ రంగం,అంబే జగదాంబ,సూర్యాష్టకం,అమ్మ నీరాజనం,మామవతు సరస్వతి, తారంగం, జతిస్వరం మొదలైన అంశాలను నక్షత్ర, సహస్ర, హంసిని,యుక్త,ఆరాధ్య,అవర్ణిక, ధరణి,చిన్మయి మొదలైన కళాకారులూ ప్రదర్శించి మెప్పించారు.

# ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి: బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ఆదేశాలు



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 13(ప్రజా జ్యోతి )** 130 – సుభాష్ నగర్ డివిజన్ "వాసు లేఔట్" కాలనీలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉన్నాయని, పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేదని, మౌళిక వసతులను మెరుగు పరిచాలని కాలనీ వాసులు ఎమ్మెల్యే కోరారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ సుభాష్ నగర్ వాసు లే ఔట్ లో గతంలో ఎన్నో రకాల మౌలిక వసతులను కాలనీ అభివృద్ధికి అనుగుణంగా అభివృద్ధి పరిచామని, నూతనంగా ఏర్పాటైన కొన్ని గల్లీలల్లో త్రాగునీటి సరఫరా, సీసీ రోడ్లు వంటి మౌలిక వసతులను పూర్తిస్థాయిలో అభివృద్ధి పరుస్తామన్నారు. కాలనీలో ప్రజలకు ప్రమాద భరితంగా ఉన్న విద్యుత్ తీగలను వెంటనే మార్చాలని, అదేవిధంగా దోమల బెడదను నివారించేందుకు క్రమం తప్పకుండా ఫాగింగ్ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉప కమీషనర్ లావణ్య, వివిధ విభాగాల అధికారులు, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు బలరాం రెడ్డి, ఇస్మాయిల్, గుబ్బాల లక్ష్మీ నారాయణ, కోల శ్రీకాంత్, సరస్వతి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు పద్మలతా రెడ్డి, కాలనీ వాసులు భాస్కర్ రెడ్డి, హరీష్, రమణయ్య, రాంబాబు, శ్రీనివాస్, యోగేష్, ఆది నారాయణ, భాస్కర్ రావు, వెంకటేష్, వందన, స్వాతి, నిత్య, లక్ష్మీ, వసంత తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక




**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 13(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 290వ డివిజన్, సుభాష్ నగర్‌కు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బాచుపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, నియోజకవర్గ అభివృద్ధికి పార్టీ చేస్తున్న కృషికి ఆకర్షితులై పార్టీలో చేరినట్లు ఈ సందర్భంగా తెలిపారు. పార్టీలో చేరిన వారిలో ఎం.డి. నదీమ్, ఎం.డి. తమ్జీత్, ఎం.డి. రఫీక్, ఎం.డి. మునాఫ్, ఎం.డి. సమద్, ఎం.డి. షఫీ, ఎం.డి. ఉసాన్, ఎం.డి. ఇర్ఫాన్, ఎం.డి. ఆవేజ్, ఎం.డి. అజాస్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో 290వ డివిజన్ అధ్యక్షులు ద్వారంపూడి నాగిరెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మైనారిటీ చైర్మన్ అబ్దుల్ గఫ్ఫార్, వైస్ చైర్మన్ ఖైమ్ పాషా, సాయిబాబా నగర్ డివిజన్ మైనారిటీ అధ్యక్షులు ఎం.డి. యాసీమ్, ఎం.డి. జబ్బర్, షేక్ ఇర్ఫాన్, రవి, రాజు, ఎం.డి. కైఫ్ తదితర సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రోడ మేస్త్రి నగర్‌లో గోనిది డైరీ మిల్క్ స్టోర్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 13(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ రోడ్డు మేస్త్రి నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన గోనిది డైరీ మిల్క్ స్టోర్‌ను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టోర్ యజమానులకు శుభాకాంక్షలు తెలియజేసిన కూన శ్రీశైలం గౌడ్ , ప్రజలకు నాణ్యమైన పాలు, పాల ఉత్పత్తులను అందిస్తూ వినియోగదారుల ఆదరాభిమానాలు పొందాలని, వ్యాపారంలో అభివృద్ధి సాధించి ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్టోర్ నిర్వాహకులు సతీష్, కొండప్ప, డివిజన్ అధ్యక్షుడు గుమస్తా మధుసూదన్, రఘు రెడ్డి, ఆసిఫ్, ఉదయ్, రాజేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# దసరా నవరాత్రులు 3వ రోజు వేడుకలు



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 13(ప్రజా జ్యోతి )** ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి , లీడర్ కొలన్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో జరుగుచున్న విజయ దశమి త్సవాలలో భాగంగా మంగళవారము మంగళము అంటే శుభము శుభములను అనుగ్రహముగా ఇచ్చేటువంటి తల్లి మంగళము గలిగిన తల్లి అటువంటి మంగళ గౌరీగా ముత్తైదువులందరినీ కూడా అమ్మవారు అద్భుతమైనటువంటి తన ఆశీర్వచనంతో భక్తులందరినీ కూడా ఆశీర్వదిస్తూ ఉన్నది. అందులో భాగంగా ఈరోజు మంగళ గౌరీ మంత్రాన్ని పాశుపతంగా చండీ హోమాన్ని నిర్వర్తించి ఆ తదనంతరం గాజుల గౌరీ నోము చేసి వచ్చిన ముత్తయిదులందరి కూడా గాజులతో ఆశీర్వదించి ఆ తదనంతరం అద్భుతమైనటువంటి మహా అన్న సమారాధనను జరిపి అమ్మవారికి పల్లకి సేవ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ గ్రామ పెద్దలు, గ్రామస్తులు మరియు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు..

# కారును ఢీకొట్టిన ఆటో.. డ్రైవర్, యజమానిపై కేసు నమోదు




**బోడుప్పల్ ప్రజా జ్యోతి ప్రతినిధి:** కారును ఆటో ఢీకొట్టిన ఘటనలో ఆటో డ్రైవర్, యజమానిపై మేడిపల్లి పోలీసులు కేసు నమోదు చేసి ఆటోను సీజ్ చేశారు. పోలీసులకు అందిన ఫిర్యాదు వివరాల ప్రకారం.. ఉప్పల్‌లోని స్వరూప్‌నగర్ కాలనీకి చెందిన పొగుల అజయ్ రెడ్డి (30) అక్టోబర్ 11న సాయంత్రం 7.20 గంటలకు ఎల్బీనగర్ నుంచి తన కారులో ఇంటికి వెళు_న్నారు. ఈ క్రమంలో రిషి స్కూల్ సమీపంలోని ఎస్‌బీఐ బ్యాంకు వద్ద కుడివైపు వెళ్లేందుకు సిగ్నల్ ఇచ్చి వేచి ఉండగా, ఎదురుగా వచ్చిన ఆటో ఆయన కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు హెడ్‌లైట్, బంపర్ దెబ్బతిన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆటో డ్రైవర్ ఎస్. రాము మద్యం మత్తులో, డ్రైవింగ్ లైసెన్స్, సంబంధిత వాహన పత్రాలు లేకుండా అతివేగంగా, అజాగ్రత్తగా ఆటో నడిపినట్లు ఫిర్యాదుదారుడు ఆరోపించారు. ఈ మేరకు పోలీసులు క్రైమ్ నంబర్ 1451/2026గా భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్లు 281 (ప్రజా రహదారిపై నిర్లక్ష్యంగా వాహనం నడపడం), 125 (నిర్లక్ష్య చర్యల ద్వారా ఇతరుల ప్రాణాలకు లేదా వ్యక్తిగత భద్రతకు ప్రమాదం కలిగించడం)తో పాటు మోటారు వాహనాల చట్టంలోని సెక్షన్లు 181, 177, 185(ఎ), 177(4), 196, 183, 190(బిబి) కింద ఆటో డ్రైవర్ ఎస్. రాము, యజమాని కె. భీమ్ రాజ్‌పై కేసు నమోదు చేసి ఆటోను సీజ్ చేశారు. అదే ఆటోలో ప్రయాణిస్తున్న ఆర్. కృష్ణ మద్యం మత్తులో ఫిర్యాదుదారుడితో దురుసుగా ప్రవర్తించినట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు అతనిపై కూడా కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# గాయత్రి మహాక్షేత్రంలో కొనసాగుతున్న శరన్నవరాత్రోత్సవాలు



**శామీర్ పేట్ , అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి)** తూముకుంటలోని శ్రీ గాయత్రి మహాక్షేత్రంలో కన్నుల పండవగా శరన్నవరాత్రోత్సవాలు జరుగుతున్నాయి. ఆలయ వ్యవస్థాపకులు, వాక్ బ్రహ్మ, శిష్యజనోద్ధారక డాక్టర్ ఎస్వీఎల్ఎన్ మూర్తి ఆధ్వర్యంలో వేదబ్రహ్మణుల మంత్రోశ్చరణల మధ్య మంగళవారం శరన్నవరాత్రోత్సవాలు కొనసాగాయి. మూడవ రోజు అమ్మవారిని మధుర మీనాక్షి దేవిగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఉదయం గణపతి పూజ, పుణ్యాహవాచనము, పంచగవ్య ప్రాసన, ఋత్విక్ గరణము, అంకురార్పణము, కళశస్థాపన, అనుష్ఠానములు జరిపారు. ఉదయం అమ్మ వారికి ఉపనిషత్పూర్వక అభిషేకము, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము, వేదపారాయణం, చండీ సప్తశతీపారాయణ, చండీ హోమం, దేవి భాగవత పారాయణము, శ్రీ చక్ర నవవర్ణార్చన, త్రికాల సహస్ర నామార్చనలు, తీర్థప్రసాద వితరణ చేశారు. అలాగే మధ్యాహ్నం 3-30 గంటల నుంచి చండీ హోమము. సాయంత్రం 5-30 గంటల నుంచి శ్రీ చక్ర నవావరణార్చన, సాయంత్రం 6-30 గంటల నుంచి లలితా సహస్రనామ స్తోత్ర పారాయణం, శ్రీ సూక్త పారాయణం, వేద స్వస్తి, దేవి భాగవత ప్రవచనం నిర్వహించారు. రాత్రి 8 గంటలకు మహామంత్రపుష్పం, దర్బారు సేవ, ఆశీర్వచనం, తీర్థ ప్రసాద వినియోగం చేశారు. ఈ పూజల్లో ఉమ్మడి మండలం భక్తులతో పాటు నగరానికి చెందిన భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. ఉమ్మడి శామీర్ పేట మండలంలో.... ఉమ్మడి శామీర్ పేట మండలంలోని వివిధ గ్రామాలలో శరన్నవరాత్రోత్సవాలు ఘనంగా జరుపుకుంటున్నారు. మంటపాలలో అమ్మవారిని ఏర్పాటు చేసి ఎంతో భక్తిశ్రద్ధలతో పూజలను నిర్వహించారు. ఆయా గ్రామాలలోని అమ్మవార్ల ఆలయాలలో శరన్నవరాత్రోత్సవాలు కన్నుల పండువగా కొనసాగుతున్నాయి.

# టేకులపల్లి గ్రామంలో అన్నపూర్ణ దేవి అవతారానికి ప్రత్యేక పూజలు



**మోమిన్ పేట్, అక్టోబర్ 13(ప్రజా జ్యోతి:)** వికారాబాద్ జిల్లా మోమిన్ పేట్ మండల పరిధిలోని టేకులపల్లి గ్రామంలో అన్నపూర్ణ దేవి అవతారాన్ని పురస్కరించుకొని గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి విగ్రహాన్ని పుష్పాలతో అలంకరించి, పసుపు, కుంకుమ, పూలు, పండ్లు, నైవేద్యాలతో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకొని, కుటుంబ సభ్యుల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, గ్రామాభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. పూజా కార్యక్రమంలో భాగంగా వేద మంత్రోచ్చారణలు, మంగళహారతులు నిర్వహించడంతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయాయి. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు, నైవేద్యాలు సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. గ్రామ ప్రజలు ఐకమత్యంతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ అన్నపూర్ణ దేవి కృపతో గ్రామంలో పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ ఆరోగ్యంగా, సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ పూజా కార్యక్రమం గ్రామ ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందించడంతో పాటు, పరస్పర ఐక్యతకు దోహదపడుతుందని తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. పూజా కార్యక్రమం భక్తి వాతావరణంలో కొనసాగింది. గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. చిన్నారులు, మహిళలు, యువత ఉత్సాహంగా పాల్గొనడంతో కార్యక్రమానికి మరింత శోభ చేకూరింది. ఈ కార్యక్రమానికి పూజారి దిలీప్ కుమార్ దంపతులు, అంజలి, నరేష్, గణేష్ యూత్ ఉత్సవ కమిటీ సభ్యులు చంద్రయ్య, ముసలయ్య, మల్లేశం, నాగిరెడ్డి, శివరెడ్డి, మల్లేశం, శ్రీన

# ఫేస్‌బుక్‌లో గేమింగ్ మోసం.. రూ.1.58 లక్షలు స్వాహా..!

### నకిలీ మనీ వోచర్లతో బురిడీ.. ముగ్గురు నిందితుల అరెస్ట్

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఎస్పీ స్నేహ మెహ్రా




**వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 13(ప్రజా జ్యోతి):** సోషల్ మీడియాలో ఆన్‌లైన్ గేమింగ్, పెట్టుబడుల పేరుతో అధిక లాభాలు వస్తాయంటూ సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నారని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా హెచ్చరించారు. 'కళ్యాణ్ మార్నింగ్', 'మిలన్ మార్నింగ్', 'శ్రీదేవి' పేర్లతో నకిలీ విజేతల వీడియోలు, మనీ వోచర్లు చూపించి ఓ వ్యక్తి నుంచి రూ.1,58,300 వసూలు చేసిన కేసులో మరో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. కుల్కచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని గట్టనపల్లికి చెందిన ఓ వ్యక్తి ఫేస్‌బుక్‌లో ఆన్‌లైన్ గేమింగ్ ప్రకటన చూసి అందులోని మొబైల్ నంబర్‌కు సంప్రదించాడు. పెట్టుబడితో ఆదాయం వస్తుందని నమ్మించిన నిందితులు, అనంతరం ప్రాసెసింగ్ ఫీజు, సర్వీస్ ఛార్జీలు, జీఎస్టీ పేర్లతో డబ్బులు వసూలు చేశారు. సుమారు రూ.2.65 లక్షలు గెలుచుకున్నట్లు నకిలీ మనీ వోచర్లు పంపి, ఆ మొత్తాన్ని విడుదల చేయాలంటే మరిన్ని చెల్లింపులు చేయాలని నమ్మించారు. ఇలా విడతలవారీగా రూ.1,58,300 బదిలీ చేయించుకున్నారు. మోసపోయినట్లు గుర్తించిన బాధితుడు సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు ఫిర్యాదు చేయడంతో పాటు కుల్కచర్ల పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించాడు. దీంతో పోలీసులు క్రైమ్ నంబర్ 35/2026గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కామారెడ్డిలో ముగ్గురి అరెస్ట్: జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ బల్వంత్ రాయ్ తన బృందంతో దర్యాప్తు చేపట్టి, విశ్వసనీయ సమాచారం ఆధారంగా కామారెడ్డి పట్టణ బస్‌స్టాండ్ ప్రాంతంలో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి తెల్లరంగు మారుతి సుజుకి స్విఫ్ట్ డిజైర్ కారు, పలు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో గతంలోనూ కొందరిని అరెస్ట్ చేయగా, మిగిలిన నిందితుల కోసం దర్యాప్తు కొనసాగుతోంది. అపరిచిత ప్రకటనలను నమ్మవద్దు: ఆన్‌లైన్‌లో అధిక లాభాలు వస్తాయనే ప్రకటనలు, నకిలీ విజేతల వీడియోలు, బహుమతుల పేరుతో ముందస్తు రుసుములు చెల్లించాలనే సందేశాలను నమ్మవద్దని ఎస్పీ సూచించారు. పెట్టుబడి పెట్టే ముందు నిజానిజాలు పరిశీలించాలని, అనుమానాస్పద లావాదేవీలకు దూరంగా ఉండాలని కోరారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌ను సంప్రదించి ఫిర్యాదు చేయాలని తెలిపారు.

# పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని సర్పంచ్ కె సుశీల అన్నారు.



**మోమిన్పేట్ అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి)** సోమవారం నాడు మోమిన్పేట్ మండల పరిధిలోని మేకవనం పల్లి గ్రామపంచాయతీలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడాతు గ్రామాల్లో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులను పంపిణీ చేయ దానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఆమె అన్నారు. మండల పరిధిలోని చక్రం పల్లి గ్రామంలో సర్పంచ్ బాల్రాజ్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆవరణలో స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లు సుగుణ. విక్రమ్ రెడ్డి.జిపిఓలు అలివేలు.ప్రభాకర్ .డీలర్ శశికల. పాండు. కారోబార్ నాగయ్య. శేఖర్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# హక్కుల కోసం ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమ్మె నోటీసు





**బషీరాబాద్, అక్టోబర్ 12, ప్రజా జ్యోతి:** ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ఎన్‌హెచ్‌ఎం జేఏసీ జిల్లా జేఏసీ నాయకులు ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా సబ్ కలెక్టర్, డిఎంహెచ్వో కు మంగళవారం వినతిపత్రం అందించారు. తెలంగాణ ఎన్ హెచ్ ఎం జేఏసీఅధ్యక్షుడు డాక్టర్ స్వామినాథ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 17 వేల మంది ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు పనిచేస్తున్నారని తెలిపారు. ఉద్యోగుల రెగ్యులరైజేషన్, ఉద్యోగ భద్రత, వేతన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే అక్టోబర్ 13 నుంచి నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజారోగ్య సేవలకు ఇబ్బంది కలగకుండా తమ సేవలను కొనసాగిస్తూనే హక్కుల కోసం పోరాడుతామని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. 17వేల ఎన్హెచ్ఎం ఉద్యోగులు ఒకే డిమాండ్ ఉద్యోగ భద్రత రెగ్యులరేషన్ చేయాలని వారి డిమాండ్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎం జిల్లా నాయకులు ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు కలగకుండా ఎక్స్‌పో ఏర్పాట్లు చేపట్టాలి

### హకీంపేట్‌లో వ్యవసాయ ఎక్స్‌పో ఏర్పాట్లను పరిశీలించిన ఉన్నతాధికారులు



**వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 13( ప్రజా జ్యోతి):** హకీంపేట్‌లో నిర్వహించనున్న వ్యవసాయ అనుబంధ శాఖల ఎక్స్‌పోకు హాజరయ్యే రైతులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని అగ్రికల్చర్ ప్లానింగ్ కమిషన్ సెక్రటరీ సురేంద్ర మోహన్, జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులకు సూచించారు. ఎక్స్‌పో నిర్వహణ కోసం ఏర్పాటు చేస్తున్న వేదిక, ఇతర సౌకర్యాలను సురేంద్ర మోహన్, కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా సంబంధిత శాఖల అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజల రాకపోకలకు అంతరాయం కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లపై సమీక్షించారు. రైతులు, ప్రజలు, వివిధ శాఖల ప్రతినిధులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. కొడంగల్ పోలీస్ స్టేషన్ నిర్మాణ పనుల పరిశీలన అనంతరం జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా నిర్మాణంలో ఉన్న కొడంగల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. స్టేషన్ భవన నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, సంబంధిత కాంట్రాక్టర్లను ప్రస్తుత నిర్మాణ దశ, పూర్తికావాల్సిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనుల స్థితిగతులపై సమీక్షించారు.

# రాంపూర్ లో క్రీడా అభివృద్ధికి సర్పంచ్ చేయూత



**తలకొండపల్లి,అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి):** రాంపూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు క్రీడారంగంలోనూ ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ పేర్కొన్నారు.దసరా పండుగ సందర్భంగా గ్రామంలోని ప్రైమరీ స్కూల్ వద్ద క్రీడాకారులకు ఉపయోగపడేలా సుమారు రూ.10 వేల విలువైన డే లైట్స్ ను మంగళవారం ఏర్పాటు చేయించారు.గ్రామీణ ప్రాంతాల్లో యువకులకు సరైన సౌకర్యాలు కల్పిస్తే క్రీడల్లో మరింత ప్రతిభ కనబరిచే అవకాశం ఉంటుందని,అందుకే క్రీడాకారులకు ఈ సదుపాయం కల్పించామని తెలిపారు.గ్రామాభివృద్ధి అంటే కేవలం రోడ్లు,డ్రైనేజీలు మాత్రమే కాదని,యువత అభివృద్ధికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం, మత్స్యకార సొసైటీ జనరల్ సెక్రెటరీ చిలుకం శేఖర్,యువ నాయకులు రమేష్,శేఖర్,చింటూ,మహేష్,టి.శివ, బాలు,ఎం.శివ తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి మహాక్షేత్రంలో కొనసాగుతున్న శరన్నవరాత్రోత్సవాలు

**శామీర్ పేట్ , అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి)** తూముకుంటలోని శ్రీ గాయత్రి మహాక్షేత్రంలో కన్నుల పండవగా శరన్నవరాత్రోత్సవాలు జరుగుతున్నాయి. ఆలయ వ్యవస్థాపకులు, వాక్ బ్రహ్మ, శిష్యజనోద్ధారక డాక్టర్ ఎస్వీఎల్ఎన్ మూర్తి ఆధ్వర్యంలో వేదబ్రహ్మణుల మంత్రోశ్చరణల మధ్య మంగళవారం శరన్నవరాత్రోత్సవాలు కొనసాగాయి. మూడవ రోజు అమ్మవారిని మధుర మీనాక్షి దేవిగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఉదయం గణపతి పూజ, పుణ్యాహవాచనము, పంచగవ్య ప్రాసన, ఋత్విక్ గరణము, అంకురార్పణము, కళశస్థాపన, అనుష్ఠానములు జరిపారు. ఉదయం అమ్మ వారికి ఉపనిషత్పూర్వక అభిషేకము, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము, వేదపారాయణం, చండీ సప్తశతీపారాయణ, చండీ హోమం, దేవి భాగవత పారాయణము, శ్రీ చక్ర నవవర్ణార్చన, త్రికాల సహస్ర నామార్చనలు, తీర్థప్రసాద వితరణ చేశారు. అలాగే మధ్యాహ్నం 3-30 గంటల నుంచి చండీ హోమము. సాయంత్రం 5-30 గంటల నుంచి శ్రీ చక్ర నవావరణార్చన, సాయంత్రం 6-30 గంటల నుంచి లలితా సహస్రనామ స్తోత్ర పారాయణం, శ్రీ సూక్త పారాయణం, వేద



స్వస్తి, దేవి భాగవత ప్రవచనం నిర్వహించారు. రాత్రి 8 గంటలకు మహామంత్రపుష్పం, దర్బారు సేవ, ఆశీర్వచనం, తీర్థ ప్రసాద వినియోగం చేశారు. ఈ పూజల్లో ఉమ్మడి మండలం భక్తులతో పాటు నగరానికి చెందిన భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. ఉమ్మడి శామీర్ పేట మండలంలో.... ఉమ్మడి శామీర్ పేట మండలంలోని వివిధ గ్రామాలలో శరన్నవరాత్రోత్సవాలు ఘనంగా జరుపుకుంటున్నారు. మంటపాలలో అమ్మవారిని ఏర్పాటు చేసి ఎంతో భక్తిశ్రద్ధలతో పూజలను నిర్వహించారు. ఆయా గ్రామాలలోని అమ్మవార్ల ఆలయాలలో శరన్నవరాత్రోత్సవాలు కన్నుల పండువగా కొనసాగుతున్నాయి.

# టస్కా చిల్కానగర్ డివిజన్ అధ్యక్షులు బొమ్మగాని దాస్ గౌడ్‌కు ఘన సన్మానం!

## సీనియర్ సిటిజన్ల సంక్షేమానికి చేస్తున్న సేవలకు జిల్లా శాఖ ప్రశంసలు

**ఉప్పల్, అక్టోబర్ 13,( ప్రజా జ్యోతి)** తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ (టస్కా)మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉప్పల్‌లోని సంఘ కార్యాలయం లో నిర్వహించిన విస్తృతస్థాయి సమావేశంలో, టస్కా చిల్కానగర్ డివిజన్ శాఖ అధ్యక్షులు బొమ్మగాని దాస్ గౌడ్ ను ఘనంగా సన్మానించారు. టస్కా ఆవిర్భవించి పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా,డిసెంబర్ 11న రాష్ట్రస్థాయిలో నిర్వహించ నున్న ప్రత్యేక సమావేశానికి సన్నాహకంగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టస్కా రాష్ట్ర అధ్యక్షులు పి. నరసింహారావు పాల్గొని సంఘ భవిష్యత్తు కార్యాచరణపై సందేశమిచ్చారు. ఈ సమావేశానికి చిల్కానగర్ డివిజన్ శాఖ తరపున అధ్యక్షులు బొమ్మగాని దాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బోడ విద్యాసాగర్, కోశాధికారి, శామీర్‌పేట చంద్రయ్య, సలహాదారు పెండెం నాగార్జున హాజర్ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పి. నరసింహా రావు మాట్లాడుతూ, చిల్కానగర్ డివిజన్ శాఖ ఆవిర్భావ సమావేశాన్ని అత్యంత వైభవంగా, క్రమబద్ధంగా నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆ కార్యక్రమం రాష్ట్రస్థాయి సమావేశాన్ని తలపించేలా సాగి, సీనియర్ సిటిజన్లలో నూతన ఉత్సాహాన్ని నింపిందని కొనియాడారు. తాను స్వయంగా ఆవిర్భావ కార్యక్రమానికి హాజరై, అక్కడి ఏర్పాట్లు, నిర్వహణ, సభ్యుల ఉత్సాహాన్ని ప్రత్యక్షంగా చూసి ఎంతో సంతోషించానని తెలిపారు. ముఖ్యంగా, మేడ్చల్--మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి సుమతి, ఐపీఎస్ వంటి ఉన్నతాధికారులను, ఇతర ప్రముఖ



అధికారులను ఆహ్వానించి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం చిల్కానగర్ శాఖ నాయకత్వ ప్రతిభకు నిదర్శనమని ప్రశంసించారు. అనంతరం చిల్కానగర్ డివిజన్ శాఖ అధ్యక్షులు బొమ్మగాని దాస్ గౌడ్ మాట్లాడుతూ, శాఖ ఆవిర్భావం నుంచి గత నెల రోజులుగా చేపట్టిన కార్యక్రమాలను, సీనియర్ సిటిజన్ల సంక్షేమం కోసం నిర్దేశించుకున్న లక్ష్యాలను వివరించారు. వృద్ధుల సమస్యల పరిష్కారం, వారి హక్కుల పరిరక్షణ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను వారికి చేరువ చేయడం,సమాజంలో సీనియర్ సిటిజన్ల గౌరవ ప్రదమైన స్థానాన్ని మరింత బలోపేతం చేయడం తమ శాఖ ప్రధాన లక్ష్యాలని స్పష్టం చేశారు. ఆయన వివరించిన కార్యాచరణ సమావేశానికి హాజరైన పెద్దలను ఆకట్టుకుంది.

### నిబద్ధతతో కూడిన నాయకత్వానికి గుర్తింపు

సంఘ లక్ష్యాల సాధన కోసం నిరంతరం కృషి చేస్తూ, తన విలువైన సమయాన్ని సంఘ అభివృద్ధికి కేటాయిస్తూ, సభ్యులకు స్ఫూర్తినిస్తూ చిల్కానగర్ శాఖను ముందుకు నడిపిస్తున్న బొమ్మగాని దాస్ గౌడ్ సేవలను ఈ సందర్భంగా జిల్లా శాఖ ప్రత్యేకంగా అభినందించింది,ఆయన నాయకత్వ పటిమ,



సేవాభావం, కార్యదక్షత, సీనియర్ సిటిజన్ల సంక్షేమం పట్ల చూపుతున్న నిబద్ధతను గుర్తిస్తూ, రాష్ట్ర అధ్యక్షులు పి. నరసింహారావు జిల్లా శాఖ ప్రముఖులు, గౌరవ పెద్దల చేతుల మీదుగా ఆయనకు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఆయన సేవలను భవిష్యత్తులో రాష్ట్రస్థాయిలోనూ వినియోగించుకుంటామని ఈ సందర్భంగా నాయకులు అభిప్రాయపడ్డారు.

### సేవకు సత్కారం నాయకత్వానికి ప్రోత్సాహం

బొమ్మగాని దాస్ గౌడ్‌కు లభించిన ఈ గౌరవం వ్యక్తిగత సన్మానం మాత్రమే కాకుండా, చిల్కానగర్ డివిజన్ శాఖ సమష్టి కృషికి, సీనియర్ సిటిజన్ల సంక్షేమం కోసం చేస్తున్న సేవలకు లభించిన గుర్తింపుగా పలువురు అభివర్ణించారు. ఈ సన్మానం శాఖ సభ్యుల్లో మరింత ఉత్సాహాన్ని నింపడంతో పాటు, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రేరణగా నిలుస్తుందని వారు ఆకాంక్షించారు.
సీనియర్ సిటిజన్ల అనుభవ సంపదను సమాజ అభివృద్ధికి వినియోగిస్తూ, వారి సమస్యల పరిష్కారం కోసం ఐకమత్యం తో ముందుకు సాగాలనే సంకల్పంతో సమావేశం కొనసాగింది.

# తండ్రి లేని చిన్నారికి రూ.3 లక్షల ఆర్థిక సాయం





## చిన్నారితో ఫోన్‌లో మాట్లాడిన కేటీఆర్.. అక్కకు ల్యాప్‌టాప్ అందిస్తామని హామీ

**షాబాద్, అక్టోబర్ 13:** తండ్రిని కోల్పోయి ఆప్యాయతకు దూరమైన ఓ చిన్నారికి అండగా నిలిచేందుకు షాబాద్ మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి ముందుకొచ్చారు. షాబాద్ మండలం మాచన్‌పల్లి గ్రామానికి చెందిన బైండ్ల స్పర్శ అనే ఐదో తరగతి విద్యార్థినికి రూ.3 లక్షల ఆర్థిక సహాయం అందజేశారు. చిన్నారి పరిస్థితిని తెలుసుకున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచనతో అవినాష్ రెడ్డి ఈ సహాయం అందించారు. మాచన్‌పల్లి గ్రామానికి చెందిన స్పర్శ తండ్రి మూడేళ్ల క్రితం మృతి చెందాడు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న స్పర్శ ఇటీవల జరిగిన పరీక్షలో రాసిన సమాధానం పలువురిని కదిలించింది. "దేవుడు ప్రత్యక్షమై ఏం కావాలో కోరుకోమంటే ఏం అడుగుతావు?" అనే ప్రశ్నకు, తనకు డబ్బులు, ఇతర వస్తువులు అవసరం లేదని, తన తండ్రి తిరిగి కావాలని కోరుకుంటాననే భావనతో సమాధానం రాసింది. చిన్నారి రాసిన సమాధానం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దృష్టికి వెళ్లింది. దీనిపై స్పందించిన కేటీఆర్, చిన్నారి వివరాలను తెలుసుకోవాలని మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డికి ఫోన్ చేసి సూచించారు. దీంతో మూడు రోజుల క్రితం చిన్నారిని షాబాద్‌లోని తన నివాసానికి పిలిపించుకున్న అవినాష్ రెడ్డి ఆమె కుటుంబ పరిస్థితులను తెలుసుకున్నారు.
కేటీఆర్ సూచనతో పాటు చిన్నారి పరిస్థితిని అర్థం చేసుకున్న అవినాష్ రెడ్డి మంగళవారం తన వంతుగా రూ.3 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అంతకుముందు చిన్నారితో కేటీఆర్‌కు ఫోన్‌లో మాట్లాడించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, చిన్నారి రాసిన సమాధానం తనను ఎంతో బాధించిందని తెలిపారు. చిన్నారికి అండగా నిలిచి ఆర్థిక సాయం అందించిన అవినాష్ రెడ్డిని అభినందించారు. వారం రోజుల తర్వాత చిన్నారిని తీసుకుని తన వద్దకు రావాలని సూచించారు. అదేవిధంగా స్పర్శ అక్క మోడల్ స్కూల్‌లో ఇంటర్మీడియట్ చదువుతుండటంతో, ఆమె చదువుకు తోడ్పాటుగా ల్యాప్‌టాప్ అందిస్తానని అవినాష్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పొన్న నరసింహారెడ్డి, గ్రామ సర్పంచ్ రాధ, మాజీ సర్పంచ్ మహేందర్ రెడ్డి, నాయకులు గోపాల్ నాయక్, జైపాల్, రాములు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భాజపా మహిళా మోర్చా జిల్లా కార్యదర్శిగా మనీషా

## ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శిగా అశోక్ నియామకం

**చేవెళ్ల అక్టోబర్ 13(ప్రజా జ్యోతి):** భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా కార్యదర్శిగా అతెల్లి మనీషా అనంత్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షురాలు మమతా రెడ్డి ప్రకటించారు. ప్రస్తుతం మనీషా చేవెళ్ల మున్సిపాలిటీలోని 12వ వార్డు కౌన్సిలర్‌గా కొనసాగుతున్నారు. అలాగే జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శిగా అశోక్ నియమితులయ్యారు. తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, పార్టీ





# సెంట్రల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 2026 బతుకమ్మ




సంబురాల పోస్టర్‌ను,ఇంజినీర్స్ ఫోరం మరియు అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ బండి శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో, హైదరాబాద్ జిల్లా ౦+ూ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ వీ. దీ. కృష్ణ యాదవ్ గారు ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇంజినీర్లు సిద్ధార్థ్, అర్చన, శైలజ, శిరీష, సుప్రియ, దీపిక, వేదవతి తదితర మహిళా ఇంజినీర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ వీ. దీ. కృష్ణ యాదవ్ గారు మాట్లాడుతూ, రేపు మధ్యాహ్నం 3 గంటలకు నాంపల్లిలోని ౦+ూ భవన్‌లో నిర్వహించనున్న బతుకమ్మ సంబురాలకు మహిళా ఇంజినీర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.
జై తెలంగాణ! జై బతుకమ్మ! ??

# నవరాత్రుల వేళ అమ్మవారి మండపంలో అన్నదాన కార్యక్రమం





**తలకొండపల్లి,అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అవంచ నరసింహారెడ్డి మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై అన్నదానాన్ని ప్రారంభించారు. అనంతరం దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దేవీ నవరాత్రుల సందర్భంగా అన్నదానం చేయడం ఆనందంగా ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల యువతలో సేవా భావం,ఐక్యత పెరుగుతుందని,గ్రామంలో అందరూ కలిసి పండుగలను జరుపుకోవడం సంతోషంగా ఉందని,దుర్గామాత ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు ఎరుకలి యాదయ్య,మీసేవ మల్లేష్,పుట్ట పాండు,కటికెల శ్రీశైలం,ఈసారి శ్రీకాంత్,కమాల్,శ్రీకాంత్,నిశాంత్ రెడ్డి,కృష్ణ,మల్లేష్,ఫ్రెండ్స్ యూత్ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

# రేపు మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు



**తలకొండపల్లి,అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో రేపు ఘనంగా బతుకమ్మ సంబరాల పోటీలు నిర్వహించనున్నట్లు ఏపీఎం రామస్వామి తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను పురస్కరించుకుని ఈ సంబరాలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రేపు 15వ తేదీ గురువారం మధ్యాహ్నం 2 గంటలకు మండల కేంద్రంలో ఈ పోటీలు జరుగుతాయని తెలిపారు. పోటీల్లో అత్యుత్తమంగా బతుకమ్మను పేర్చిన వారికి,ఉత్తమంగా ఆడిపాడిన వారికి బహుమతులు ప్రధానం చేస్తామన్నారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. కావున ప్రతి గ్రామ పంచాయతీ నుండి వీవో,ఓబీ సభ్యులు,వీవోఏ లు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

# నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని దుర్గామాత ఆశీస్సులు పొందిన మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి



**అల్వాల్ అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి)** నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా అరుణ్, యాదగిరి, సాజిద్‌లతో కలిసి ఉత్సవాల్లో పాల్గొని భక్తిశ్రద్ధలను చాటుకున్నారు. శ్రీ దుర్గా భవాని యువత అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో శాంతి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. నవరాత్రి పర్వదినాల్లో భక్తులకు అన్నదానం చేయడం గొప్ప సేవా కార్యక్రమమని, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, భక్తిభావాన్ని పెంపొందిస్తాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, శివ, రామ్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, శ్రవణ్ గౌడ్, రాజేందర్, శ్రీధర్ రెడ్డి, ఈశ్వర్, అజయ్, అజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. భక్తుల సమక్షంలో నవరాత్రి వేడుకలు భక్తిపూర్వక వాతావరణంలో కొనసాగాయి.

# ఒకే సర్వే నంబర్.. నిర్మాణాల్లో వివక్షేలా?

**వినాయక మండపం తొలగించాలంటూ ఎస్సీలకు నోటీసులు**

**పల్లె ప్రకృతి వనంలో చెట్ల తొలగింపుపైనా ఆరోపణలు**

**చేవెళ్ల ఆర్డీఓకు ఖానాపూర్ గ్రామస్థుల ఫిర్యాదు**



**చేవెళ్ల అక్టోబర్ 13(ప్రజా జ్యోతి):** ఒకే సర్వే నంబర్‌లో వివిధ నిర్మాణాలు జరుగుతుండగా.. తమ వినాయక మండపాన్ని మాత్రమే తొలగించాలంటూ నోటీసులు ఇవ్వడంపై ఖానాపూర్ గ్రామానికి చెందిన ఎస్సీ సామాజిక వర్గం గ్రామస్థులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంలో వివక్షకు తావులేకుండా నిష్పక్షపాతంగా విచారణ జరిపి న్యాయం చేయాలని చేవెళ్ల ఆర్డీఓకు వినతిపత్రం సమర్పించారు. సర్వే నంబర్ 272లో జరుగుతున్న నిర్మాణాలు, పల్లె ప్రకృతి వనంలోని చెట్ల తొలగింపు అంశాలపైనా విచారణ చేపట్టాలని కోరారు.

**గ్రామ పెద్దల సూచనతో మరోచోట మండపం**

గ్రామస్థుల ఫిర్యాదు ప్రకారం.. ఖానాపూర్ గ్రామంలోని సర్వే నంబర్ 272లో దోరగులగా పిలిచే పురాతన దేవతా స్థలం వద్ద తాత్కాలికంగా వినాయక మండపాన్ని ఏర్పాటు చేసుకున్నారు. అయితే, ఆ స్థలం తమ సామాజిక వర్గానికి సంబంధించినదని కొందరు గ్రామ పెద్దలు అభ్యంతరం తెలిపినట్లు పేర్కొన్నారు. మరోచోట స్థలం చూపిస్తామని చెప్పడంతో వారి సూచన మేరకు రైతు వేదిక పక్కన ఉన్న పశువుల వైద్యశాల ముందు మండపాన్ని ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. ఈ క్రమంలో మండపాన్ని తొలగించాలంటూ గ్రామ పంచాయతీ కార్యదర్శి నోటీసు జారీ చేయడంతో అధికారులకు ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు.

**అదే సర్వే నంబర్‌లో ఇతర నిర్మాణాలు**

సర్వే నంబర్ 272లో తమ మండపానికి సమీపంలో ఆంజనేయస్వామి విగ్రహం, వినాయక మండపం ఉన్నాయని, ప్రస్తుతం పోచమ్మ గుడి నిర్మాణం జరుగుతోందని గ్రామస్థులు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నిర్మాణాలకు సంబంధిత అధికారుల అనుమతులు ఉన్నాయా లేదా అనే అంశంపై విచారణ జరపాలని కోరారు. అన్ని నిర్మాణాల విషయంలో ఒకే విధమైన నిబంధనలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

**పల్లె ప్రకృతి వనంలో చెట్లు తొలగిస్తున్నారని..**

గతంలో ప్రభుత్వం పల్లె ప్రకృతి వనం కోసం సర్వే నంబర్ 272లో 12 గుంటల భూమిని కేటాయించిందని గ్రామస్థులు తెలిపారు. ఆ స్థలంలో నాటిన మొక్కలు పెరిగి పెద్ద వృక్షాలుగా మారాయని, ప్రస్తుతం వాటిని తొలగించి ఆలయ నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ పాత్రపైనా విచారణ జరపాలని కోరారు.

**నిష్పక్షపాత విచారణకు విజ్ఞప్తి**

తమ వినాయక మండపం విషయంలోనే అభ్యంతరాలు వ్యక్తం చేయడంపై గ్రామస్థులు అసంతృప్తి వ్యక్తం చేశారు. కుల వివక్షకు తావులేకుండా, ప్రభుత్వ భూమి వినియోగం, నిర్మాణాల అనుమతులు, మండపం తొలగింపు నోటీసు అంశాలపై సమగ్ర విచారణ చేపట్టాల్సి జరిపించాలని ఆర్డీఓను కోరారు. చట్ట నిబంధనల ప్రకారం తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# సామల లక్ష్మీ నగర్‌కు సరికొత్త సొబగులు.. ?18 లక్షలతో పార్కు అభివృద్ధి

**అల్వాల్ అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి)** యాప్రాల్ డివిజన్--189 పరిధిలోని కౌకూర్ సామల లక్ష్మీ నగర్ కాలనీలో ?18 లక్షల వ్యయంతో అభివృద్ధి చేసిన పార్కును కాలనీ పెద్దల చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ పార్కు అందుబాటులోకి రావడంతో కాలనీలోని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.మైనంపల్లి హనుమంతరావు సహకారంతో కాలనీలో పార్కు అభివృద్ధితో పాటు సీవరేజ్ వ్యవస్థ, సీసీ రోడ్లు, విద్యుత్ స్తంభాలు, తాగునీటి పైప్‌లైన్ల వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత లభించిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనుల కోసం ఆయన నిరంతరం సహకరిస్తున్నారని తెలిపారు.

ఈ పార్కు పిల్లలకు ఆటవిడుపు కేంద్రంగా, పెద్దలకు ఉదయం, సాయంత్రం నడకకు అనువైన ప్రదేశంగా ఉపయోగపడటంతో పాటు మహిళలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తుందని కాలనీ వాసులు అభిప్రాయపడ్డారు. కాలనీలో ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడటంతో పాటు ప్రజలకు ఆహ్లాదకరమైన సమయాన్ని గడిపేందుకు ఈ పార్కు దోహదపడుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మల్కాజిగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సామాజిక కార్యకర్త తుడిమెళ్ల మల్లికార్జున మాట్లాడుతూ, కాలనీ ప్రజల ఆశీర్వాదాలు, సహకారంతో ఎల్లప్పుడూ వారికి అందుబాటులో ఉంటూ సామల లక్ష్మీ నగర్ కాలనీ అభివృద్ధికి ముందుండి పనిచేస్తానని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.పార్కు అభివృద్ధికి సహకరించిన మైనంపల్లి హనుమంతరావు ,మాజీ కార్పొరేటర్ జితేందర్‌నాథ్ సామల లక్ష్మీ నగర్ కాలనీ పెద్దలు, కాలనీ వాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌరినాథ్, జి.కె. రావు, ఝా, ధర్మారావు, రామాయణ్ సింగ్, శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్, ఆర్.ఓ. గౌడ్, ఖలీల్, ప్రసాద్, శ్రీనివాస్ యాదవ్, రవి,



యాదగిరి, రాకేష్ తివారీ, తుషార్, కవిత, రామలక్ష్మి, జ్యోతి తదితరులతో పాటు పలువురు మహిళలు, కాలనీ పెద్దలు, స్థానిక నివాసితులు పాల్గొన్నారు.

# గ్రామీణ యువతకు ఉపాధి బాటలు వేస్తున్న "ఐక్యత ఫౌండేషన్"

**ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉచితంగా 25వ జాబ్ డ్రైవ్**

**ఐక్యత ఫౌండేషన్ చేస్తున్న సేవలపై నియోజకవర్గ ప్రజల నుండి ప్రశంసలు**

**చదువుకున్న ప్రతి ఒక్కరికీ ఉద్యోగం అందే వరకు తమ కృషి ఆగదు**

**ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**





**తలకొండపల్లి/ఆమనగల్,అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి):**గ్రామీణ ప్రాంత యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా ఐక్యత ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అభినందనీయమని పలువురు కొనియాడుతున్నారు.నిరుద్యోగంతో సతమతమవుతున్న యువతీ యువకులకు,మహిళలకు వారి విద్యార్హతలు,నైపుణ్యాలకు అనుగుణంగా ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రత్యేక చొరవతో జాబ్ డ్రైవ్ లను మంగళవారం నిర్వహించడం విశేషం.ఇందులో భాగంగా ఆమనగల్ లోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో 25వ మెగా జాబ్ డ్రైవ్ ను మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఉదయం నుండే యువతీ యువకులు పెద్ద ఎత్తున కార్యాలయానికి చేరుకున్నారు.ఈ జాబ్ డ్రైవ్ కు నియోజకవర్గంలోని ఆమనగల్,తలకొండపల్లి,కడ్తాల్ తదితర ప్రాంతాల నుండి 600 మందికి పైగా నిరుద్యోగులు హాజరు కాగా,ప్రముఖ కంపెనీల హెచ్‌ఆర్ ప్రతినిధులు 347 మందికి ఇంటర్వ్యూలు నిర్వహించి ప్రాథమికంగా ఎంపిక చేశారు.వివిధ కంపెనీలతో సమన్వయం చేసుకుంటూ ఉద్యోగ అవకాశాలను గ్రామీణ యువతకు చేరువ చేస్తూ,వారి భవిష్యత్తుకు ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నిరుద్యోగుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్నారు.నిరుద్యోగులకు కేవలం ఉద్యోగాలే కాకుండా యువతకు నైపుణ్య శిక్షణ,కెరీర్ గైడెన్స్ కూడా అందిస్తుండడం పట్ల యువత హర్షం వ్యక్తం చేస్తోంది.ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ...గ్రామీణ యువతలో ఎంతో ప్రతిభ ఉందని,సరైన అవకాశం,సరైన వేదిక కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారని అన్నారు.యువతకు ఉపాధి కల్పించడంతో పాటు,మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించి తమ కుటుంబాలకు అండగా నిలవాలనేదే ఐక్యత ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని తెలిపారు.చదువుకున్న ప్రతి ఒక్కరికీ ఉద్యోగం అందే వరకు తమ కృషి ఆగదని,నిరుద్యోగ యువతకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించేలా జాబ్ డ్రైవ్ లను నిరంతరం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.రాబోయే రోజుల్లో మరిన్ని కంపెనీలను తీసుకొచ్చి మరిన్ని ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు,వివిధ కంపెనీల హెచ్‌ఆర్ ప్రతినిధులు,స్థానిక నాయకులు,పెద్ద ఎత్తున యువతీ యువకులు పాల్గొన్నారు.ఎంపికైన అభ్యర్థులు ఐక్యత ఫౌండేషన్ కు, రాఘవేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# దుకాణాల ముందు ప్రచార బోర్డుల తొలగింపు

**మొయినాబాద్‌లో మున్సిపల్ అధికారుల చర్యలు**

**బోర్డుల తొలగింపుపై వ్యాపారుల్లో చర్చ**



**మొయినాబాద్ :అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన చౌరస్తాలో దుకాణాల ముందు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, ప్రచార బోర్డుల తొలగింపునకు మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. రహదారి పరిసరాల్లో, దుకాణాల ముందు ఏర్పాటు చేసిన బోర్డులను మున్సిపల్ సిబ్బంది తొలగించారు. ప్రధాన చౌరస్తాలో అధికారులు చేపట్టిన ఈ చర్యలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. రహదారుల పక్కన, వ్యాపార సముదాయాల ముందు ఏర్పాటు చేసిన ప్రచార బోర్డులపై అధికారులు దృష్టి సారించడంతో స్థానిక వ్యాపారుల్లో ఆసక్తి నెలకొంది. అయితే, ప్రచార బోర్డుల తొలగింపునకు గల కారణాలు ఏమిటి? ఏ నిబంధనల ప్రకారం ఈ చర్యలు చేపట్టారు? అనే విషయాలపై మున్సిపల్ అధికారులు స్పష్టత ఇవ్వాలని పలువురు వ్యాపారులు కోరుతున్నారు. బోర్డుల ఏర్పాటుకు సంబంధించి ముందస్తు సమాచారం ఇచ్చారా? తొలగింపునకు నిర్దిష్ట మార్గదర్శకాలు ఉన్నాయా? అనే అంశాలపై కూడా చర్చ జరుగుతోంది. మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన రహదారులు, చౌరస్తాల వద్ద ప్రచార బోర్డుల ఏర్పాటుకు సంబంధించి అధికారులు స్పష్టమైన నిబంధనలు తెలియజేయాలని వ్యాపారులు అభిప్రాయ పడుతున్నారు. నిబంధనల అమలులో అందరికీ సమానంగా వ్యవహరించాలని కోరుతున్నారు.



మున్సిపల్ అధికారులు ఈ చర్యలపై పూర్తి వివరాలు వెల్లడిస్తారా? ప్రచార బోర్డుల ఏర్పాటుకు సంబంధించి మార్గదర్శకాలు ప్రకటిస్తారా? అన్నది వేచి చూడాలి.

# ఏపీఎల్‌లో రాజ్‌పుతానా రాయల్స్‌కు వరుసగా రెండో విజయం




**హైదరాబాద్, అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి) :** ఆర్చరీ ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) సీజన్-2లో డిఫెండింగ్ ఛాంపియన్ రాజ్‌పుతానా రాయల్స్ 6-0తో చెరో ఆర్చర్స్‌ను చిత్తు చేసింది. వరుసగా మూడు ఓటముల తర్వాత పుంజుకున్న రాయల్స్‌కు ఎల్లా గిబ్బన్(60/60), మెటె గజోజ్, సంగీత కీలకంగా నిలిచారు. చెరో తరఫున కేసీ కాఫ్‌హోల్డ్, అతాను దాస్, కుమ్‌కుమ్ మోహోడ్ ఆడారు. ఈ విజయంతో రాజ్‌పుతానా రాయల్స్ ఆరు పాయింట్లకు చేరుకుంది. బుధవారం చెరో ఆర్చర్స్-పృథ్వీరాజ్ యోధాస్, కాకతీయ నైట్స్-రాజ్‌పుతానా రాయల్స్, చోళ చీఫ్స్-మైటీ మరాఠాస్ మధ్య మ్యాచ్‌లు జరగనున్నాయి.

# హనుమాన్ టేకిడి అభివృద్ధికి బాటలు.. రూ.20 లక్షలతో సీసీ రోడ్డు ప్రారంభం



**అల్వాల్ అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి)** అల్వాల్ మచ్చబొల్లారం డివిజన్ పరిధిలోని హనుమాన్ టేకిడిలో భూలక్ష్మమ్మ ఆలయం సమీపంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. కాలనీలో రహదారుల సమస్యలతో పాటు వర్షపు నీరు నిలిచిపోవడం, డ్రైనేజీ సమస్యల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్థానికులకు ఈ రహదారి నిర్మాణం కొంత ఉపశమనం కలిగించనుంది. రహదారి మెరుగుదలతో కాలనీలో రాకపోకలు సులభతరం కావడంతో పాటు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి.ఈ సందర్భంగా రహదారి అభివృద్ధికి సహకరించిన మైనంపల్లి హనుమంతరావుకి కృతజ్ఞతలు తెలుపుతూ పాలాభిషేకం నిర్వహించారు. కాలనీల్లో మౌలిక వసతుల అభివృద్ధికి సహకారం అందించడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. కాలనీల అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని మాజీ కార్పొరేటర్, రాజ్ జితేందర్ నాథ్ తెలిపారు. మెరుగైన రహదారులు, సులభమైన రాకపోకలు, అభివృద్ధి చెందిన కాలనీ లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆయన పేర్కొన్నారు.

# బోరు బావి మోటార్ల కేబుల్ చోరీ

**కేశంపేట అక్టోబర్ 13 ప్రజాజ్యోతి** కేశంపేట మండల పరిధిలోని సంఘం గ్రామంలో సోమవారం అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు అర్ధరాత్రి రైతుల పొలాల వద్ద బోరు బావి మోటార్ల కేబుల్లను కత్తిరించుకొని వెళ్లిపోయారు ఈ సంవత్సరం ఎలినో ప్రభావంతో రైతులకు వర్షం అంతంత మాత్రంగా ఉండడంతో వ్యవసాయ పొలంలోనీ బోరు బావుల లో నీళ్లు లేక నీళ్లు అందక వేసుకున్న వరి పంటలు పత్తి పంటలు ఎండిపోతున్నాయి రైతులు రాత్రి అనక పగలనకా వరి పంటలకు చాలీచాలని నీళ్లతో పారుబాటు చేసుకుంటూ అవస్థలు పడుతున్నారు ఇది ఇలా ఉంటే కొంతమంది దుండగులు జలసాలకు అలవాటు పడి బోరు బావుల దగ్గర కేబుల్ వైర్లను కర్తరించుకొని దొంగతనాలకు పాల్పడుతున్నట్లు రైతులు ఆందోళన చెందుతున్నారు సంగెం గ్రామంలోని రైతులు బుర్ర వెంకటేష్ మాధవరెడ్డి కావలి శ్రీనివాస్ కమ్మరి మాధవులు బొల్గా రమేష్ ఈరమోని గణేష్ చాకలి యాదయ్య బోరు బావుల దగ్గర కేబుల్ వైరు చోరీలు జరిగిందన్న విషయాన్ని తెలుసుకొని ఆవేదన గురయ్యారు ఈ విషయాన్ని కేశంపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు

# 22/ఏ నిషేధిత జాబితా నుంచి శివనగర్, తుర్కపల్లి భూములను తొలగించాలని వినతి

**అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన బీఆర్ఎస్ నాయకులు**



అల్వాల్, అక్టోబర్ 13 ప్రజా జ్యోతి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు అల్వాల్ మండల పరిధిలోని కనాజిగూడ శివనగర్, తుర్కపల్లి ప్రాంతాల్లో 22/ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూములను ఆ జాబితా నుంచి తొలగించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో 22/ఏ నిషేధిత జాబితాలో భూములు ఉండటంతో సంబంధిత భూయజమానులు ఎదుర్కొంటున్న సమస్యలను నాయకులు అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించే అంశాన్ని పరిశీలించి, బాధితులకు న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, దేవయ్య గౌడ్, మోసిన్, విజయశేఖర్, జేడీ నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలపై ఎంఎంసీ చర్యలు

**మూడు జోన్ల పరిధిలో అనధికార నిర్మాణాలు, రహదారులు, ఫుట్‌పాత్‌ల ఆక్రమణల తొలగింపు**

**ఉప్పల్, అక్టోబర్ 13,( ప్రజా జ్యోతి):**మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) పరిధిలో అక్రమ నిర్మాణాలు, ప్రభుత్వ స్థలాలు, ప్రజా రహదారులు, ఫుట్‌పాత్‌లపై ఆక్రమణల తొలగింపునకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. కమిషనర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, ఐఏఎస్ ఆదేశాల మేరకు మల్కాజిగిరి, ఉప్పల్, ఎల్‌బీ నగర్ జోన్ల పరిధిలో ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగించే అనధికార నిర్మాణాలు, ఆక్రమణలను తొలగిస్తున్నారు.మల్కాజిగిరి జోన్ లో బోయిన్ పల్లి సర్కిల్ ఫతేనగర్‌లోని ప్రైవేట్ భవనం వద్ద అనధికారం గా ఏర్పాటు చేసిన సెంటరింగ్‌ను తొలగించారు. ఫతేనగర్ నుంచి గౌతమ్ నగర్ వరకు ఆక్రమణల తొలగింపు డ్రైవ్ నిర్వహించారు. యోగేంద్ర పార్థి ప్రాంతంలో అక్రమంగా నిర్మించిన గదులను కూల్చివేసారు.ఉప్పల్ జోన్ లో ఘట్‌కేసర్ పరిధిలో ఎస్‌వీ నగర్ నుంచి రాంపల్లి ఆ రోడ్, నాగారం డివిజన్ వరకు రహదారి, ఫుట్‌పాత్‌లపై ఉన్న ఆక్రమణలను తొలగించారు. కాచవాని సింగారంలో అక్రమంగా నిర్మించిన 8 ర్యాంపులను తొలగించారు. ఉప్పల్ ఆ రోడ్ నుంచి నాగోల్ వైపు, ఉప్పల్ భగాయత్ ఫేజ్-2లోని డీ-మార్ట్ ప్రాంతం వరకు రహదారి ఆక్రమణల తొలగింపు చర్యలు చేపట్టి అక్రమంగా ఏర్పాటు చేసిన గుడిసెలను తొలగించారు. బోడుప్పల్ పరిధిలోని పీర్జాదిగూడ సర్కిల్-10, శంకర్ నగర్‌లో రహదారిని ఆక్రమించి నిర్మించిన ర్యాంపులను తొలగించారు.





ఎల్‌బీ నగర్ జోన్ లో నాగోల్ పరిధిలోని బండ్లగూడ, నాగోల్ డివిజన్, అప్కో కాలనీలో అనధికారంగా నిర్మించిన పెంట్‌హౌస్, గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణాలపై చర్యలు చేపట్టారు. గ్రౌండ్ ఫ్లోర్ గోడలు, రెండవ అంతస్తుకు పైన నిర్మించిన పిల్లర్లను తొలగించారు.సరూర్‌నగర్ పరిధిలోని అష్టలక్ష్మి కమన్ నుంచి డీవీఎం కాలేజ్, సిరీస్ రోడ్ వరకు ఆక్రమణల తొలగింపు డ్రైవ్ నిర్వహించారు. ఈ ప్రాంతంలో సుమారు 1.5 మీటర్ల మేర ఆక్రమణల తొలగింపు చేపట్టి 15 ఆక్రమణలను తొలగించారు. ఎల్‌బీ నగర్ పరిధిలోని కర్మన్‌ఘాట్ గ్రీన్ పార్క్ కాలనీలో కూడా ఆక్రమణల తొలగింపునకు చర్యలు చేపట్టారు. ప్రజా రహదారులు, ఫుట్‌పాత్‌లు ఇతర ప్రజా వినియోగ ప్రాంతాలను ఆక్రమించడం వల్ల పాదచారుల రాకపోకలకు, ట్రాఫిక్ నిర్వహణకు ఇబ్బందులు కలగడంతో పాటు ప్రజా సౌకర్యాలకు ఆటంకం ఏర్పడుతుందని కమిషనర్ తెలిపారు. అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టడం, రహదారులు మరియు ప్రభుత్వ స్థలాలను ఆక్రమించడం వంటి చర్యలను సహించబోమని స్పష్టం చేశారు.ఆక్రమణల తొలగింపు అనంతరం ఆయా ప్రాంతాల్లో తిరిగి ఆక్రమణలు ఏర్పడకుండా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్, రెవెన్యూ తదితర విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ ఆదేశించారు.

ప్రజా ఆస్తుల పరిరక్షణ, రహదారులపై సాఫీగా రాకపోకలు, పాదచారుల భద్రత, క్రమబద్ధమైన పట్టణ అభివృద్ధి ఎంఎంసీ ప్రధాన లక్ష్యాలని కమిషనర్ పేర్కొన్నారు. ప్రజలు మున్సిపల్ నిబంధనలను పాటిస్తూ, ప్రజా స్థలాలను ఆక్రమించకుండా సహకరించాలని కోరారు.

# బహుజన వీరుడు పండుగ సాయన్న విగ్రహావిష్కరణకు భారీగా తరలి రావాలి

**నేడు చౌడాపూర్ మండల ప్రజలకు కొత్తపల్లి ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్ పిలుపు**

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) అక్టోబర్ 13 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, మహబూబ్‌నగర్ జిల్లా నవాపేట మండల కేంద్రంలో బహుజన ముద్దుబిడ్డ,వీరుడు పండుగ సాయన్న కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమానికి చౌడాపూర్ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు,ముదిరాజ్ సోదరులు భారీ ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ సందర్భంగా ఎడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ,పండుగ సాయన్న 19వ శతాబ్దంలో ప్రజల కోసం పోరాడిన వీరుడిగా,పేదల పక్షపాతిగా ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని తెలిపారు.మహబూబ్‌నగర్ జిల్లా నవాబుపేట మండలం మెరుగోనిపల్లి గ్రామానికి చెందిన పండుగ సాయన్న అన్యాయాలు,దోపిడీలకు వ్యతిరేకంగా పోరాడిన ప్రజావీరుడిగా జానపద చరిత్రలో గుర్తింపు పొందారని పేర్కొన్నారు.సంపద కొద్దిమంది చేతుల్లోనే ఉండకుండా,పేదలకు అండగా నిలిచిన వ్యక్తిగా ఆయనను ప్రజలు తెలంగాణ రాబిన్‌హుడ్ అని పిలుస్తారని వివరించారు.పండుగ సాయన్న త్యాగం,ధైర్యసాహసాలు,పేదల పట్ల ఆయన చూపిన ఆదరణ నేటి యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు.ఆయన చరిత్రను భావితరాలకు అందించడంతో పాటు, బహుజనుల ఐక్యతను చాటిచెప్పేందుకు ఇలాంటి విగ్రహావిష్కరణ కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు.కావున చౌడాపూర్ మండలంలోని అన్ని గ్రామాల ముదిరాజ్ సంఘాల నాయకులు, యువకులు ,ప్రజలు కులమతాలకు అతీతంగా ఐక్యంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చి,పండుగ సాయన్న కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని



కొత్తపల్లి గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

# జీవనోపాధి కోసం పొరుగు రాష్ట్రాలకు..

**సంగారెడ్డి,**

తెలంగాణలోని సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం తీవ్రమైన వలసల సంక్షోభంతో అల్లాడుతోంది. వర్షాలు లేకపోవడం, కరెంటు కోతలతో పంటలు ఎండిపోవడం, స్థానికంగా ఉపాధి అవకాశాలుకరువవడంతో వేలాది మంది గిరిజన కుటుంబాలు పొట్టకూటి కోసం వలస బాట పడుతున్నాయి. పిల్లా జెల్లలతో ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లపై సాగే ఈ వలసలు “బండి వెనక బండి కట్టి” అనే చైతన్య గీతికనుగుర్తుకు తెస్తున్నాయి. తరాలు మారినా, ప్రభుత్వాలు మారినా ఈ వలసల విపత్తుకు కళ్లెం వేయలేకపోవడం ప్రభుత్వాల వైఫల్యాన్ని స్పష్టం చేస్తోంది. నారాయణఖేడ్ నియోజకవర్గంలో 167 రెవెన్యూగ్రామాలు, 218 తండాలు ఉన్నాయి. సుమారు 70 వేల మంది ప్రజలు నివసిస్తున్నారు. స్థానికంగా ఉపాధి లేకపోవడంతో, ప్రతి ఏటా చెరుకు కోత సీజన్ వచ్చిందంటే చాలు, తండాలు ఖాళీ అవ్వాల్సిందే.వృద్ధులు, చదువుకుంటున్న పిల్లలు తప్ప మరెవరూ కనిపించరు. కొందరు తమ పిల్లలను బడి మాన్పించి మరీ తమతో పాటు వలసకు తీసుకువెళు_న్నారు. చక్కెర కర్మాగారాలు తెరుచుకునే సమయంలో, దళారుల ద్వారా ముందే అడ్వాన్సులు తీసుకుని కుటుంబాలతో సహా వలస వెళ్తుంటారు. నారాయణఖేడ్ గిరిజనులది ప్రధానంగా వర్షాధారిత వ్యవసాయం. వర్షాలు సక్రమంగా పడకపోవడం, ఉన్న కొద్దిపాటిభూమిలో పంటలు వేసినా కరెంటు సమస్యలు, వాతావరణ పరిస్థితులు తీవ్ర భారాన్ని మోపుతున్నాయి. దీనితో చేతినిండా పనిలేక, అప్పుల పాలై, బతుకు దెరువు కోసం వలసలుఅనివార్యమవుతున్నాయని గిరిజనులు వాపోతున్నారు.“మాకు ఏమీ లేవు. నీళ్లు బారట్లేదు. పొలాలు ఎండిపోతున్నాయి. 70 సంవత్సరాల వయసులో కూడా నేను చెరుకు కొట్టడానికి వెళ్తున్నాను.ఇక్కడ ఫ్యాక్టరీ లేదు, ఏదీ లేదు. మాకు తినడానికి కూడా లేవు” అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు సమస్యలు వానాకాలంలోనూ, ఎండాకాలంలోనూ తమను వేధిస్తున్నాయని, అందుకేపిల్లలతో సహా చెరుకు కోతకు వెళు_న్నామని మరొక గిరిజనుడు పేర్కొన్నారు. జహీరాబాద్, సంగారెడ్డి జిల్లాల నుంచే కాకుండా, కర్ణాటక, మహారాష్ట్ర వంటి పొరుగు రాష్ట్రాలకు సైతం ఈ వలసలుసాగుతున్నాయి. వలస వెళ్లిన చోట కొన్నిసార్లు ప్రమాదాల బారిన పడుతున్నామని, అప్పుడు తమ కుటుంబాలు దిక్కు లేకుండా తయారవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వలస బాట పట్టినవారంతా వచ్చే ఏడాది మార్చి నాటికి సొంతూళ్లకు చేరుకుంటారు.

ప్రజల ఆశ ఒక్కటే. “ఈ వలసల నివారణ కోసం ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలి. మా ఎమ్మెల్యే గారు, ఎంపీ గారు చొరవ తీసుకొనిపరిశ్రమలు ఏర్పాటు చేసి తక్షణమే నివారణ కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మేము కోరుతున్నాం. మాకు స్థానికంగా జీవనోపాధి కల్పిస్తే ఇక్కడే పనులు చేసుకుంటాం” అని తండావాసులుప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. స్థిరమైన ఉపాధి అవకాశాలు, వ్యవసాయానికి సరైన మద్దతు లేకపోవడం నారాయణఖేడ్ గిరిజనుల జీవితాలను అగమ్యగోచరంగా మార్చుతోంది. ఈ సంక్షోభంపై ప్రభుత్వం వెంటనే దృష్టి సారించి, దీర్ఘకాలిక పరిష్కారాలను కనుగొనాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# హైదరాబాద్ రవాణా ముఖచిత్రంలో భారీ మార్పులు!

**హైదరాబాద్ :**

మెట్రో నగరాలలో ట్రాఫిక్ రద్దీ పెద్ద సమస్యగా మారింది. నగరాల సుందరీకరణ, ప్రయాణ సౌలభ్యం కోసం ప్రభుత్వాలు వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నాయి. అయితే.. క్షేత్రస్థాయి పరిస్థితులు, వ్యయనియంత్రణ, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలు కొన్ని ప్రాజెక్టులకు ఇబ్బందికరంగా మారుతున్నాయి. తాజాగా హైదరాబాద్ లో అత్యంత రద్దీ ప్రాంతమైన కేబీఆర్ పార్క్ పరిసరాల్లో చేపట్టాల్సిన ఫ్లైఓవర్లు,

అండర్‌పాస్‌ల నిర్మాణ ప్రణాళికలో జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ పలు మార్పులు చేసింది.గతంలో ప్రతిపాదించిన మాస్టర్ ప్లాన్ ప్రకారం, కేబీఆర్ పార్క్ చుట్టూ దాదాపు రూ.1,090 కోట్ల వ్యయంతో ఏడుఅండర్‌పాస్‌లు, ఏడు ఫ్లైఓవర్లను నిర్మించాలని నిర్ణయించారు. అయితే.. నగరంలో మారుతున్న ట్రాఫిక్ అవసరాలు, స్థానిక భౌగోళిక పరిస్థితులు, వ్యయ నియంత్రణను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాజెక్టుల రూపురేఖలను పూర్తిగా మార్చేశారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీ, స్పెషల్ ఆఫీసర్ జయేష్ రంజన్ అధ్యక్షతన జరిగిన జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయాలు తీసుకున్నారు.కొత్తప్రణాళికల ప్రకారం, జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ నుంచి ముఫ్కంజా ఇంజినీరింగ్ కాలేజీ వరకు రూ.715.16 కోట్ల అంచనా వ్యయంతో సరికొత్త స్టీల్ బ్రిడ్జి నిర్మించనున్నారు. దీనివల్ల గతంలో ప్రతిపాదించిన బంజారాహిల్స్ నుంచి ఎన్‌ఎఫ్‌సీఎల్ జంక్షన్ వద్ద 2-లేన్ సింగిల్ వే ఫ్లైఓవర్, టీవీ9 జంక్షన్ వద్ద అండర్‌పాస్‌లు వంటి అనేక పనులను రద్దు చేశారు. ఈ మార్పుల వల్ల గతంలో కేఎన్‌ఆర్ కన్స్ట్రక్షన్స్‌కుఇచ్చిన కాంట్రాక్ట్ అగ్రిమెంట్‌ను రద్దు చేశారు. అంతేకాక, ఆ ఏజెన్సీ చెల్లించిన డిపాజిట్లను వెనక్కి ఇవ్వాలని నిర్ణయించారు.మొత్తం ప్రాజెక్టును రెండు ప్యాకేజీలుగా విభజించి పనులను వేగవంతం చేయాలని

కమిటీ భావిస్తోంది. ప్యాకేజీ-1 పరిధిని జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ జంక్షన్ నుంచి ముగ్ధ జంక్షన్ వరకు స్టీల్ ఫ్లైఓవర్‌గా మార్చాలని నిర్ణయించారు. గతంలో రూ.580 కోట్లుగా అంచనా వేసిన ఈ ప్రాజెక్టు వ్యయాన్నిసవరిస్తూ, రూ.365.85 కోట్లకు కుదించారు. అలాగే రోడ్డు నంబర్-45 జంక్షన్, ఫిలింనగర్ జంక్షన్ ప్రాంతాల్లోని పనుల ప్రణాళికను కూడా మార్చారు.ప్యాకేజీ-2 కింద ముగ్ధ జంక్షన్ నుంచి ముఫ్కంజాకాలేజీ వరకు, బంజారాహిల్స్ రోడ్డు నంబర్-1కి అనుసంధానించే రాంపుతో కూడిన స్టీల్ ఫ్లైఓవర్ నిర్మాణాన్ని చేపట్టనున్నారు. రూ.510 కోట్లుగా ఉన్న ఈ ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని రూ.349.31కోట్లకు సవరించారు. ఈ రెండు ప్యాకేజీల నిర్మాణ పనులను ప్రస్తుతం మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ సంస్థకు అప్పగించాలని స్టాండింగ్ కమిటీ నిర్ణయించింది.కేవలం రవాణా రంగానికేకాకుండా, నగరంలోని ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి కూడా స్టాండింగ్ కమిటీ పెద్దపీట వేసింది. ఆరాంఘర్ -- జూపార్కు మార్గంలో 6-లేన్ గ్రేడ్ సెపరేటర్ నిర్మాణానికి రూ.799.74 కోట్ల సవరించిన

అంచనాలను ఆమోదించారు. అలాగే ఒవైసీ హాస్పిటల్, బహాదూర్‌పురా జంక్షన్ల వద్ద మల్టీలెవెల్ ఫ్లైఓవర్ల కోసం రూ.161 కోట్లు కేటాయించారు. మరోవైపు, జీహెచ్‌ఎంసీ పరిధిలోని చెరువుల పునరుద్ధరణ,డ్రైనేజీ వ్యవస్థల ఆధునీకీకరణ, ఘన వ్యర్థాల నిర్వహణకు ప్రత్యేక నిధులు కేటాయించారు. చింతల్ చెరువుకు రూ.20 కోట్లు, రాంపల్లి చెరువు అభివృద్ధికి రూ.40 కోట్లు మంజూరు చేయడం ద్వారా జలవనరుల పరిరక్షణకు పెద్దపీట వేసినట్లైంది.

## ప్రజలందరిపై దుర్గామాత ఆశీస్సులు ఉండాలి

**చైర్‌పర్సన్ సమత వెంకట్‌రెడ్డి**



**చేవెళ్ల అక్టోబర్ 13(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ కేసారం గ్రామంలోని 13వ వార్డులో కొలువుదీరిన దుర్గామాతను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, అందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## పట్టభద్రులు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

**బ్లాక్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ డిగ్రీ కృష్ణ**



**తలకొండపల్లి,అక్టోబర్13 (ప్రజాజ్యోతి):** ప్రజాస్వామ్యంలో పట్టభద్రుల పాత్ర కీలకమని,ప్రతి ఒక్క పట్టభద్రుడు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని బ్లాక్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ డిగ్రీ కృష్ణ పిలుపునిచ్చారు.పట్టభద్రుల ఓటు నమోదు ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతున్న నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ..అర్హులైన ప్రతి ఒక్క పట్టభద్రుడు తమ ఓటును నమోదు చేసుకోవాలని కోరారు.చాలా మంది పట్టభద్రులు ఓటు నమోదు పట్ల నిర్లక్ష్యంగా ఉంటున్నారని,అది సరికాదని అన్నారు.గ్రాడ్యుయేట్ ఓటు విలువను గుర్తించి, విద్యావంతులైన తమ బాధ్యతను నిరూపించుకోవాలని సూచించారు.కల్వకుర్తి నియోజకవర్గంలోని పట్టభద్రులందరూ తమ పేర్లను నమోదు చేసుకునేలా ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.అర్హులైన వారు డిగ్రీ సర్టిఫికెట్,ఆధార్ కార్డ్,ఫోటో తదితర పత్రాలతో తమ ఓటును నమోదు చేసుకోవాలని సూచించారు.గడువు లోపు అందరూ నమోదు చేసుకుని ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.

## ఎన్ని సార్లు పత్రికలలో ప్రచురించిన పట్టించుకోరా.

**శిథిలావస్థకు చేరుకున్న మంచి నీటి ట్యాంక్.**

**ఏదో జరిగితే తప్ప స్పందించర.**

**ఇక ముందు రోజులలో నీటి కష్టాలు తప్పవు అంటున్న ఉన్నత అధికారులు.**

**ఎంపిడిఓ సర్ జెర ఈ నీటి సరఫరా ట్యాంక్ ను పరిశీలించండి.**

**తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోండి.**



**కోటపల్లి అక్టోబర్ 13(ప్రజా జ్యోతి):**ప్రస్తుతం కోటపల్లి మండలాన్ని జిల్లా స్థాయి అధికారులు అప్పుడో ఇప్పుడో అన్నట్లు సందర్శిస్తూనే ఉన్నారు కనీసం మీరైనా జర ఈ..... కోటపల్లి మండల కేంద్రంలో ఉన్న మంచి నీటి సరఫరా ట్యాంక్ అనాటి కాలం నుండి శిథిలావస్థలో ఉంది దీనిని పట్టించుకునే నాధుడే కరువయ్యారు ఇది కూలిపోయాక త్రాగునీటి సరఫరాను ఎలా చేద్దాం అనుకుంటున్నారు, ఓహో అది మొత్తం కూలిపోయాక అప్పుడు కదా ఆలోచించాల్సింది ఇప్పుడెందుకు అని అనుకుంటున్నారేమో అధికారులు ప్రజాప్రతినిధులు ఆపద వచ్చేంతవరకు వేచి చూడకుండ ముందస్తు చర్యలు తీసుకుంటే ప్రజలకు భవిష్యత్తులో ఎలాంటి కష్టాలు ఏర్పడవుగా.... ఇలాంటి వార్త కథనాలు ఇదివరకే చాలా అయ్యాయి అయిన కూడా అధికారుల్లో చలనం లేదు ఎందుకనీ.....? ఎవరన్నా కష్టాలు పడని మాకెందుకులే పీకలమీదకు వచ్చాకే చేస్తాంలే అన్నట్లుంది పరిస్థితి మంచి నీటి ట్యాంక్ ను చూస్తే..... కావున ఇప్పటి వరకున్న అధికార్లు అందరూ తమ జేబులు నింపుకునే వెళ్లారు కనీసం ఇప్పుడున్న ఎంపిడిఓ అయినా జెర మా వైపున్న మంచి నీటి ట్యాంక్ శిథిలావస్థలో ఉంది దానిని మండల డెవలప్మెంట్ ఆఫీసర్ ఒకసారి పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటే బాగుంటుందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## అల్లరి మూకల అరెస్ట్!

**తహసిల్దార్ ముందు 16 మంది బైండోవర్**

**వివరాలు వెల్లడించిన ఎస్సై రాథోడ్ వినోద్**






**తాండూరు అక్టోబర్ 13 ప్రజా జ్యోతి :-** తాండూరు మండలం కోటబాస్పల్లి గ్రామంలో రెండు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో రంగంలోకి దిగిన కరన్ కోట్ ఎస్సై రాథోడ్ వినోద్ కొంతమంది అల్లరి మూకలను అదుపులోకి తీసుకొని కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం 16 మందిపై కేసు నమోదు చేసిన ఎస్సై రాథోడ్ వినోద్ ఇక ముందు గ్రామంలో ఎలాంటి అల్లర్లు ఘర్షణలు జరిగిన మీరే బాధ్యులు అంటూ హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇకముందు భవిష్యత్తులో ఏ విధమైన ఘర్షణలకు పాల్పడిన ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఘర్షణలకు పాల్పడిన ఇరు వర్గాలను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసుకున్న పోలీసులు స్థానిక తహసీల్దారు ముందు బైండో వచ్చేసినట్లు వెల్లడించారు. ఇకముందు ఎలాంటి అల్లర్లు ఘర్షణలు జరిగిన మీరే బాధితులని హెచ్చరించినట్లు చెప్పారు.

# డబ్బుల కోసం దాచేసి .. దొరికిపోతానని !

**హైదరాబాద్ :** హైదరాబాద్ శివారు కౌకూర్ లో దా రుణం జరిగింది. డబ్బుల కోసం ఒక చిన్నారిని కిడ్నాప్ చేసి, ఆ విషయం బయటపడి దొరికిపోతానని భావించి ఐదేళ్ల చిన్నారిని దుర్మార్గుడు హత్య చేశాడు. పోలీసులు ఈ విషయం లో వేగంగా స్పందించి 24 గంటల్లో చేయించారు.2019లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి వలస వచ్చిన సైంటిస్ట్ మిల్టన్ ఫెర్నాండెజ్ మోసెస్, డేజీ ఇవాంజెలియా కుటుంబం కౌకూరులోని విల్లా ఆర్కిడ్స్ లో నివసిస్తున్నారు. వీరికి ఐదేళ్ల కుమార్తె ఆరేలియా మోజెస్ ఆలియాస్ మోనుతో పాటు, జేడెన్ అనే కుమారుడు కూడా ఉన్నాడు.బీహార్ రాష్ట్రం నలందా జిల్లాకు చెందిన విక్రమ్ కుమార్ ఈ నెల 6 వరకు అక్కడే సెక్యూరిటీ గార్డుగా పనిచేశాడు. అతని ప్రవర్తన సరిగా లేకపోవడంతో విధుల నుంచి తొలగించారు. దీంతో తరచుగా అక్కడి క్లబ్ హౌస్ కు వచ్చే ఐదేళ్ల ఆరేలియాను కిడ్నాప్ చేసి డబ్బులు డిమాండ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. అక్టోబరు 10న సైకిల్ తొక్కుతూ క్లబ్ హౌస్ కు వెళ్లిన ఆరేలియాను చాక్లెట్ ఆశ చూపి అక్కడే అండర్ గ్రౌండ్ లోకి తీసుకెళ్లాడు. కొద్ది సేపటి తర్వాత బాలిక అతని మాట వినకపోవడంతో నైలాన్ తాడు గొంతుకు బిగించి చంపేసాడు. అక్కడే ఉన్న నీళ్లలో రాళ్లు కట్టి శవాన్ని వేశాడు. ఆ తర్వాత చిన్నారి కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి పాపను విడిచిపెట్టాలంటే రూ.20 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు.చిన్నారి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు సీసీ కెమెరాలను పరిశీలించగా పాప గేటెడ్ కమ్యూనిటీ బయటకు వెళ్లినట్లు




కనిపించలేదు. క్లబ్ హౌస్ లోని సెల్లార్ సంపులో పాప మృతదేహం లభ్యమైంది.కేసును సీరియస్ గా తీసుకున్న మల్కాజిగిరి కమీషనర్ సుమతి 10 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. 130 సీసీ టీవీ ఫుటేజీలను పరిశీలించారు. చిన్నారితో కనిపించిన నిందితుడు ఒంటరిగా బయటకు వెళ్లినట్లు గుర్తించారు. కాల్ రికార్డులు, సెల్ ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా నిందితుడిని అరెస్టు చేశారు. నిందితుడికి మరణశిక్ష విధించాలని చిన్నారి కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ జరపాలని కోర్టుకు విజ్ఞప్తి చేస్తామని, కఠిన శిక్ష పడేలా చేస్తామని పోలీసులు హామీ ఇచ్చారు.

# మధుసూదనాచారి జన్మదినం సందర్భంగా వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమాలు





- వృద్ధులకు అన్నదానం, బేడీషీట్లు, నిత్యావసర సరుకులు పంపిణి
- వనస్థలిపురం వృధాశ్రమంలో సేవ కార్యాక్రమం

**ఎల్బీనగర్,:** శాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి జన్మదినాన్ని పురస్కరించుకుని రెడీ టు సర్వ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వనస్థలిపురంలోని వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శివప్రకాష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వృద్ధులకు అన్నదానం చేయడంతో పాటు బెడ్‌షీట్లు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శివప్రకాష్ మాట్లాడుతూ.. మధుసూదనాచారి మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, ఆయన చేపట్టే ప్రయత్నాలన్నీ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని, భగవంతుడు ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం ప్రసాదించాలని ప్రార్థించినట్లు తెలిపారు. జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ద్వారా సమాజంలో మానవత్వం, సేవాభావం పెంపొందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు నవీన్, రాకేష్, వినయ్ కుమార్, రవి యాదవ్, సాయి యాదవ్, కళ్యాణ్, రాజ్, లక్కీ గౌడ్, శరత్, కౌశిక్, వంశీ, మజీద్, నవీన్ కుమార్, పవన్, నరేష్, ఆసిఫ్, ప్రవీణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత విద్యుత్ కు ఎసరు పెట్టే కుట్ర..

## రైతు డిస్కమ్ ఏర్పాటు జీవోపై హరీశ్‌రావు సీరియస్

**హైదరాబాద్ :** ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ సహా ఇతర రాజకీయ పార్టీలు, ఉద్యోగ సంఘాలు, విద్యుత్ రంగ నిపుణులు, సామాజికవేత్తలు, రైతులు లేవనెత్తుతున్న అభ్యంతరాలను బేఖాతరు చేస్తూ రైతు డిస్కమ్ ఏర్పాటు చేస్తూ జీవో17 జారీ చేయడాన్ని హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. రైతు డిస్కమ్ ఏర్పాటు జీవో జారీ కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, దుర్మార్గ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. ఉచిత విద్యుత్ సరఫరాకు పాతరేసి, రైతు మెడకు ఉరేసేందుకేనా ఈ కుట్ర అని ప్రశ్నించారు. వ్యవసాయానికి, గృహాలకు, పరిశ్రమలకు నిరంతర విద్యుత్ సరఫరా చేయలేకపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇప్పుడు రైతు డిస్కమ్ పేరుతో మరో డ్రామాకు తెరతీయడం సిగ్గుచేటు అని హరీశ్‌రావు విమర్శించారు. రైతు డిస్కమ్ ఏర్పాటు వల్ల రైతులకు ఒరిగే ప్రయోజనం ఏమిటి? రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ఈ నిర్ణయం ఎలా దోహదపడుతుందో చెప్పకుండా మొండిగా వ్యవహరించడం దుర్మార్గమని మండిపడ్డారు. సర్కార్ నిర్వాకంతో అన్నదాత మరింత ఇబ్బందుల్లో పడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ట్రాన్స్ఫార్మర్స్ కాలిపోతే దిక్కు లేదు.. రేపు రైతు డిస్కం తో మరింత ఇబ్బందులు తలెత్తే పరిస్థితి ఉందని అన్నారు. రైతు మెడకు రైతు డిస్కం ఉచ్చు..ఉచిత విద్యుత్ పై చేతులెత్తేసేందుకే సర్కార్ కొత్త ఎత్తుగడ అని తెలిపారు. పంటలు ఎండి రైతు కన్నీరు పెడుతుంటే.. డిస్కంల పేరిట రేవంత్ సర్కార్ రాజకీయ చదరంగం ఆడుతున్నదని అన్నారు. జీవో ప్రకారం కొత్త డిస్కమ్ పరిధిలోకి 30,60,861 వ్యవసాయ కనెక్షన్లు, 512 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంలు, ఎవీఔూాదీ, మిషన్ భగీరథ.. మొత్తంగా 30,62,853 కనెక్షన్లు రైతు డిస్కం కి బదిలీ చేశారని హరీశ్‌రావు తెలిపారు. ఇంత భారీ వ్యవస్థ నిర్వహణ కేవలం 2,000 మంది సిబ్బందితో ఎలా సాధ్యం అవుతుందని ఆయన ప్రశ్నించారు. కేవలం 25శాతం థర్మల్ పవర్ అలకేషన్ తో రైతులకు సాగు, ప్రజలకు తాగు నీళ్లకు అవసరం అయ్యే భారీ విద్యుత్ వ్యవస్థ ఎలా నడుస్తుందని నిలదీశారు. 6,15,651 వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్లు, 2.51 లక్షల సర్క్యూట్ కిలోమీటర్ల వ్యవసాయ ఎల్‌టీ లైన్లు.. వీటి నిర్వహణకు




సరిపడా సిబ్బంది లేకపోతే రైతుల కష్టాలకు ఎవరు బాధ్యత వహిస్తారని అడిగారు. రాష్ట్ర విద్యుత్ కేటాయింపుల్లో ఇప్పటికీ 53.28 శాతం థర్మల్ విద్యుత్తే ఉందని.. సౌర విద్యుత్తు వాటా 35.31 శాతం మాత్రమే అని హరీశ్‌రావు తెలిపారు. ఇందులో థర్మల్ 25%, సోలార్ 58%, హైడల్ మొత్తంగా 100% రైతు డిస్కమ్ కు కేటాయించారని అన్నారు. పగటి పూట మాత్రమే సోలార్ విద్యుత్ ఉత్పత్తి అయితే, రాత్రి పూట ఉండదని చెప్పారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తామని చెప్పే ప్రభుత్వం.. పగటిపూట మాత్రమే విద్యుత్ ఇచ్చి, రాత్రివేళ రైతులను చీకట్లోకి నెట్టబోతోందా అని అనుమానం వ్యక్తం చేశారు. 2325 వీజా హైడల్ (జల విద్యుత్) పవర్ మొత్తం రైతు డిస్కమ్‌కే కేటాయించారని హరీశ్‌రావు తెలిపారు. కానీ ఈ హైడల్ పవర్ సాంకేతికంగా ఏడాదిలో కేవలం 3-4 నెలలు మాత్రమే అందుబాటులో ఉంటుందన్నారు. అంటే మిగతా 8 నెలలు రైతు డిస్కమ్‌కి ఈ విద్యుత్ అందుబాటులో ఉండదు. అప్పుడు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. కొత్త డిస్కమ్‌కు భారీ రుణాలు, బకాయిలను కేటాయిస్తూ.. దాని ఆర్థిక స్థిరత్వంపై ప్రభుత్వం ఏం భరోసా ఇస్తోంది? ఈ అప్పుల భారం చివరకు రైతులపై పడేయాలని చూస్తున్నారా? రైతు డిస్కమ్ పేరుతో వ్యవసాయ విద్యుత్ బాధ్యతలను వేరుచేసి, రేపు నష్టాల సాకుతో రైతులపై ఆంక్షలు విధించే ప్రమాదం లేదా అని నిలదీశారు. రైతులకు ఉచిత విద్యుత్ కొనసాగుతుందని, 24 గంటల సరఫరాలో ఎలాంటి కోతలు ఉండవని ప్రభుత్వం లిఖితపూర్వక హామీ ఇవ్వగలదా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. రైతుల అనుమానాలను నివృత్తి చేయకుండా ఏకపక్షంగా ముందుకు వెళ్లడం కుదరదని అన్నారు. కొత్త సంస్థ ఏర్పాటుతో అదనపు పరిపాలనా ఖర్చులు ఎంత? ఆ ఖర్చులను ఎవరు భరిస్తారు? ఆస్తులు, అప్పులు, ఉద్యోగుల బదిలీపై పూర్తి వివరాలను ప్రభుత్వం బహిర్గతం ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. రైతుల పేరుతో డిస్కమ్ ఏర్పాటు చేయడం గొప్ప కాదు.. రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడం ముఖ్యం. సంస్థల పేర్లు మార్చడం, కొత్త సంస్థలు ఏర్పాటు చేయడం కాదు.. రైతుల విద్యుత్ సమస్యలకు పరిష్కారం చూపాలని సూచించారు..రైతుల ప్రయోజనాలే లక్ష్యమైతే వారి అభ్యంతరాలను పక్కనపెట్టి ఎందుకు ముందుకెళ్తున్నారు? ఉద్యోగ సంఘాలు, విద్యుత్ రంగ నిపుణులు లేవనెత్తిన సందేహాలకు సమాధానం చెప్పకుండా చాటు మాటుగా జీవో జారీ చేయడం వెనుక ఉద్దేశం ఏమిటి అని హరీశ్‌రావు ప్రశ్నించారు. రైతులకు భరోసా ఇవ్వాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం.. రైతుల్లో అనుమానాలు, ఆందోళనలు ఎందుకు పెంచుతోందని అన్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరాపై స్పష్టమైన హామీ ఇవ్వాలన్నారు. రైతు డిస్కమ్ వల్ల కలిగే ప్రయోజనాలు, ఆర్థిక భారం, సిబ్బంది నిర్వహణపై పూర్తి వివరాలు వెల్లడించాలని సూచించారు. రైతుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్షంగా ముందుకు వెళ్లకూడదని చెప్పారు. రైతు డిస్కమ్ ఏర్పాటు వెనుక రైతుల ప్రయోజనాలే లక్ష్యమైతే మా ప్రశ్నలకు సమాధానం చెప్పాలి.. లేదంటే తక్షణం జీవో ఉపసంహరించుకోవాలి అని యావత్ రైతాంగం పక్షాన డిమాండ్ చేశారు.

# కన్మన్‌కల్వలో అంత్యక్రియలకు ఆర్థిక సాయం

ఆపదలో ఉన్నవారికి సర్పంచ్ అండగా నిలవడం అభినందనీయం

చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం. చంద్రశేఖర్



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) అక్టోబర్ 13 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కన్మన్‌కల్వ గ్రామంలో అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం అవసరమైన వారికి గ్రామ సర్పంచ్ కృష్ణవేణి రాజు ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం.చంద్రశేఖర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎం. చంద్రశేఖర్ మాట్లాడుతూ,ఆపదలో ఉన్నవారికి ఆర్థికంగా అండగా నిలవడం గొప్ప మానవతా దృక్పథానికి నిదర్శనమని అన్నారు.కష్టకాలంలో బాధిత కుటుంబాలకు సహాయం అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు.ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు,కష్టాల్లో ఉన్నవారికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు.ప్రజా ప్రతినిధులు,గ్రామ పెద్దలు,యువకులు సేవా కార్యక్రమాల్లో భాగస్వాములై పేదలకు అండగా నిలవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటయ్య,మాజీ ఎంపీటీసీ రాము,గ్రామ ఉపసర్పంచ్ శివకుమార్,యువజన విభాగం నాయకుడు మల్లేష్,గ్రామస్తులు రాజు,రమేష్,ఆంజనేయులు,కేశవులు,నర్సింలు మరియు గ్రామస్తులు బంధుమిత్రులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పరిగిని క్రీడల కేంద్రంగా తీర్చిదిద్దడమే ఎమ్మెల్యే టీఆర్ఆర్ లక్ష్యం

రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేసిన మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత వెంకటేష్



**పరిగి, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి):** పరిగి నియోజకవర్గాన్ని క్రీడలకు కేంద్రంగా తీర్చిదిద్దడంతో పాటు, స్థానిక క్రీడాకారులను జాతీయ స్థాయికి ఎదిగేలా ప్రోత్సహించడమే ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి లక్ష్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్ అన్నారు. పరిగి పట్టణంలోని నంబర్ వన్ పాఠశాల సమీపంలోని స్టేడియం మైదానంలో ఈ నెల 12న ప్రారంభమైన 70వ రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో పది జిల్లాలకు చెందిన అండర్-17 బాలబాలికలు పాల్గొన్నారు. మంగళవారం నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవంలో పరిగి మున్సిపల్ చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్, పీఎస్ఎస్ చైర్మన్ పార్థసారథి పంతులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయ్యూబ్, మాణిక్యం ముఖ్య అతిథులుగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే తైక్వాండో వంటి ఆత్మరక్షణ క్రీడల్లో నైపుణ్యం సాధించాలని సూచించారు. క్రమశిక్షణ, పట్టుదలతో సాధన చేస్తూ రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి పరిగి ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పోటీల నిర్వహణకు సహకరించిన క్రీడాకారులు, క్రీడాభిమానులు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# పందిరి సాగుతో రైతులకు లాభాల పంట..!

చిగురాలపల్లిలో బీర పంటను పరిశీలించిన ఉద్యానశాఖ సంచాలకురాలు యాస్మిన్ బాష



**వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 13(ప్రజా జ్యోతి):** రైతులు తక్కువ కాలంలో దిగుబడి సాధించి, అధిక ఆదాయం పొందేందుకు పందిరి కూరగాయల సాగుపై దృష్టి సారించాలని రాష్ట్ర ఉద్యానశాఖ సంచాలకురాలు యాష్మిన్ బాష సూచించారు. మంగళవారం వికారాబాద్ జిల్లా చిగురాలపల్లి గ్రామంలో రైతు ఖాజా పాషా సాగు చేస్తున్న ఎకరా బీర పందిరి పంటను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుతో మాట్లాడి పంట సాగు విధానం, పెట్టుబడి వ్యయం, దిగుబడి, మార్కెట్ ధరలు, ఆదాయం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆసక్తి ఉన్న రైతులు పందిరి కూరగాయల సాగును చేపట్టి మెరుగైన ఆదాయం పొందాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకొని ఆయిల్‌పామ్ సాగు చేపట్టాలని తెలిపారు. ఎల్‌నినో ప్రభావం, వర్షపాతంలో అనిశ్చిత పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని, తక్కువ నీటితో పండించే కూరగాయలు, పప్పుదినుసుల సాగుపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానశాఖ అధికారి ఎం.ఏ. సత్తార్, ఉద్యానశాఖ అధికారులు చంద్రశేఖర్, సురేంద్రనాథ్, హెచ్ఈఓ రాంరెడ్డి, బాబ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com